రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శంషాబాద్ నుండి ధర్మగిరి దేవాలయానికి ఉచిత ఆటో సర్వీస్



**శంషాబాద్. ఫిబ్రవరి 6. ప్రభాత వార్త.** శంషాబాద్ బస్టాండు నుండి ధర్మగిరి సాయిబాబా దేవాలయం వరకు భక్తుల కోసం ప్రత్యేకంగా ఆటో సర్వీస్ ను ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు శివ సాయి దత్తు తెలిపారు. ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆయన వివరించారు. స్వామివారిని దర్శించుకుని భోజనం చేసిన అనంతరం వృద్ధులు రావడానికి పోవడానికి తీవ్ర ఇబ్బంది కలుగుతున్నం దున ప్రత్యేకంగా ఆటోను ఏర్పాటు చేసినట్లు శివ సాయి దత్త తెలిపారు. ప్రతి గురువారం శంషాబాద్ బస్టాండ్ నుండి పాత పోలీస్ స్టేషన్ మీదుగా ధర్మగిరి వరకు ఈ ఆటోను ఉచితంగా నడపడం జరుగుతుందని ఆయన వివరించారు. ధర్మగిరి సాయిబాబా ఆలయ ట్రస్టు చైర్మన్ ధరణి మాత ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## అట్టహాసంగా ఎద్దుల బండలాగుడుపోటీలు

**తలకొండపల్లి ఫిబ్రవరి 6: ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని ముక్మాపూర్ గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం సమీపంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు అట్టహాసంగా ఎద్దుల బండ లాగుడు పోటీలను నిర్వహించారు. గత మూడు రోజులుగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఆవరణంలో బ్రహ్మోత్సవాలు జరుపుతూ గ్రామంలోని ప్రజలతో వారి పశువులతో ఎద్దుల పందులాగుడు పోటీలు నిర్వహించారు. 200 మీటర్ల గల దూరాన్ని గెలుపుకున్న ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రకటించారు. మొత్తం గ్రామంలోని ఏడు జంటలు పాల్గొనగా ప్రథమ బహుమతిగా బైక్ నీ రామస్వామి 20వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రాత్ లావత్ బిచ్చ నాయక్ 15వేల రూపాయలు, తృతీయ బహుమతి గోస్ల కృష్ణయ్య 10వేల రూపాయలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ, గ్రామస్తులు యాదగిరి పాండు నరసింహ శ్యాంసుందర్గుప్త నర్సింహారెడ్డి శేఖర్ వాల్మీకి రమేష్ పాల్గొన్నారు.

## 10న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ

**వికారాబాద్ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఐ.టి.ఐ లో ఈ నెల10న ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నందు వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఐటిఐ, ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళ కు వచ్చేవారు పదవ తరగతి, ఐటిఐ మార్క్స్ మెమో, కుల ధృవీకరణ సర్టిఫికెట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాలని సూచించారు. ఇతర వివరాలకు 9177472488 ఫోన్ నెంబర్ను సంప్రదించగలరు ఆయన తెలిపారు.

## బ్లాస్టింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై కేసు

### పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో ఘటన

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, (ప్రభాత వార్త):** ఎలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేపట్టిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్న సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోచారం సంస్కృతి టౌన్‌షిప్ కాలనీ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ సీబీఎస్ఈ మోడల్ ఆవరణలో కొందరు వ్యక్తులు బ్లాస్టింగ్ చేపట్టారని సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని బ్లాస్టింగ్‌కు పాల్పడిన ముగ్గురు వ్యక్తులు అలకుంట్ల ఉపేందర్ (24), మేడిపల్లి నివాసం ఉంటుండగా స్వంత గ్రామం యాదాద్రి జిల్లాలోని గుండాల మండలం బ్రహ్మణ పల్లివాసిగా పోలీసులు తెలిపారు. ఒర్సు అజయ్ (24), ఘట్‌కేసర్‌లోని బ్రూక్ బాండ్ కాలనీవాసి కాగా వీరిది స్వంత స్థలం యాదాద్రి జిల్లా గుండాల మండలం మసాన్‌పల్లి గ్రామనివాసి, కుమ్మరి సాయికుమార్ (26), నగరంలోని రాంనగర్‌వాసిగా పోలీసులు తెలిపారు. వీరు ముగ్గురు పల్లవి సీబీఎస్ఈ స్కూల్ పరిధిలో మందుగుండు సామాగ్రితో బ్లాస్టింగ్ చేస్తుండగా పోలీసులు పట్టుకుని వీరిని అదుపులోకి తీసుకుని విచారించారు. వీరి వద్ద నుండి జిలెటిన్ స్టిక్ 4, రెండు డినోటేటర్లు, ఏవీర్ డీ బ్యాటరీలు 13, పది మీటర్ల ఎలక్ట్రిక్ వైర్లు, నంబరు ప్లేటు లేని కంప్రెసివ్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్కూల్ డైరెక్టర్ సుశీల్ పాఠశాల ఆవరణలో ఎలాంటి అనుమతి తీసుకోకుండా నెలరోజుల క్రితం మేడిపల్లికి చెందిన నర్సింహరావుతో బ్లాస్టింగ్ చేయాలని ఒప్పందం కుదుర్చుకోగా నర్సింహరావు ఆదేశాల మేరకు ముగ్గురు వ్యక్తులు ఇటీవల కొన్ని రోజులుగా బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. అనుమతి లేకుండా బ్లాస్టింగ్‌కు పాల్పడిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## సింగాపూర్‌లో షాద్‌నగర్ ప్రొఫెసర్..

### సోషియో ఎకనామిక్ మైక్రో సర్వే చేసిన ప్రొఫెసర్ రవీందర్



సింగాపూర్‌లో మైక్రో సర్వేలో పాల్గొన్న షాద్‌నగర్ ప్రాంత ప్రొఫెసర్ రవీందర్, తదితరులు

**షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 6, (ప్రభాత వార్త) :** సింగపూర్ లో సోషియో ఎకనామిక్ మైక్రో సర్వేకు రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్‌కు హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి సింగపూర్‌లోని గవర్నమెంట్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డ్‌కు వెళ్లి ఒక సంక్షిప్త సర్వేలో పాల్గొన్నాట్లు ఆయన గురువవారం షాద్‌నగర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... సింగాపూర్‌లో ఆదాయం తక్కువగా ఉన్నటువంటి సింగపూర్ పౌరులు ఎలాంటి జీవనం గడుపుతారు, వాళ్లకి ఉన్నటువంటి స్కూల్స్, లభించే సౌకర్యాలు, వాళ్ల ఉద్యోగ నేపథ్యం, నెలసరి ఆదాయం లాంటి పలు అంశాలపై మైక్రో సర్వే నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అక్కడ నివసిస్తున్న కుటుంబ యజమాని వివరాలు అందిస్తూ ,ప్రభుత్వం అన్ని సౌకర్యాలు అందిస్తుందని పొల్యూషన్ ఫ్రీగా ఉంటుందని ఇలాంటి డెవలప్ దేశంలో 30 సంవత్సరాలు రాగానే ప్రభుత్వమే వారికి లోన్స్ సౌకర్యం అందించి స్థిరపడే విధంగా ప్రోత్సహిస్తుందని తెలపడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్ళిన ఒకే ఒక్క డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సెమినార్ కు వచ్చిన తనకు ఇలా ఒక మైక్రో సర్వే చేయడానికి అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందని ఈ సంక్షిప్త సర్వే రిపోర్ట్ ను రేపు సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో నా ప్రెజెంటేషన్ తో పాటుగా వివరిస్తానని ఆయన పేర్కొన్నారు.

## డ్రగ్స్ ఆన్లైన్ గేమ్‌లపై అవగాహన.. ఎసిపి కెపివి రాజు



తాడిపర్తి లో ఆన్లైన్ గేమ్, మత్తు పదార్థాలు, దురాలవాట్లపై అవగాహన కల్పిస్తూన్న ఎ సి పి రాజు

**యాచారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** విద్యార్థి దశ ఎంతో అమూల్యమైనది విద్యాభ్యాధులు నేర్చుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఏసిపి కెపివీ రాజు అన్నారు. యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఎస్సై తేజ ఆధ్వర్యంలో యువతకు ఆన్లైన్ గేమ్, మత్తు పానీయాలు నివారణ అంశాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో గ్రామపంచాయతీ కూడలి వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... యువత సన్మార్గంలో నడవాలని ఉత్తమ నైపుణ్యం పొంది ఉద్యోగాల్లో అవకాశాలు పొందాలని కోరారు. ఆన్లైన్ గేమ్ లతో ఎంతోమంది యువకులు డబ్బులు పోగొట్టుకొని తల్లిదండ్రులకు భయపడి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా విద్యార్థి దశలో యువత నడుచుకోవాలని దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపర్తి మాజీ సర్పంచ్ దూస రమేష్, మాజీ వార్డు సభ్యులు, యువజన సంఘాల వారు, యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి



విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

### కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని, అబ్రహం లింకన్, బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ప్రేరణ, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలపై తర్ఫీదు, మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు సునీత మేరీ, మాధవాచారి, వేణుగోపాల్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ (ప్రేరకులు (మోటివేటర్స్) కె.రామచంద్రుడు, కె.మాధవి, మహేందర్, ఉదయ్ కుమార్, గోవింద్, రమేష్ లు తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వ, పరీక్షలు అతి సమీపంలో ఉన్నందున సమయం వృధా చేయకుండా, ప్రతి సబ్జెక్టులో తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాల న్నారు. ప్రేరణ, శిక్షణ తరగతుల్లో మోటివేటర్స్ సూచించిన మెలకువలను పాటిస్తూ అతి అర్థం చేసుకొని అన్ని ప్రశ్నలకు సమాధా నాలు చేసే విధంగా విద్యార్థులు సన్నద్ధం కావాలనీ కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. చదువుకు పేద, ధనిక అనేది ఏది ఉండదని పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థులందరూ పేదరికం నుండి వచ్చిన వారని, చదువుతో మీ భవిష్యత్తును మార్చుకొని మీ తల్లిదండ్రులు గర్వించేలాగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

అతి పేద కుటుంబంలో జన్మించిన అబ్రహం లింకన్ ప్రపంచంలో అతిపెద్ద దేశమైన అమెరికాకు అధ్యక్షులుయ్యారని అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేదరికంతోపాటు సమాజంలో ఎంతో వివక్షతకు గురైనప్పటికీ త ు లక్ష్య సాధన దిశగా పయనిస్తూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని, ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష మెటీరియల్( స్టేషనరీ )అందించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, సహాయ సంక్షేమ అధికారులు ఉమాపతి, వీరా నందం, శుక్రవర్ధన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎన్‌ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలి

**షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త) :** ప్రజా ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజేషన్ చేయాలని, పోస్టులను పెంచి కనీస వేతనాన్ని అమలు చేయాలని రెండవ ఏఎన్‌ఎంలు, నేతలు డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి సహితం పలువురు రెండవ ఏఎన్‌ఎంలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు తమ నిరసనలు తెలియజేస్తు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సెకండ్ ఏఎన్‌ఎం లను రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రెండవ ఏఎన్‌ఎంల సమస్యలను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలుగా వీరు ప్రజల కోసం ఆరోగ్య కేంద్రాలలో విలువైన శ్రమను చేసి ప్రభుత్వాలకు అవార్డులు రివార్డులు వచ్చే విధంగా కృషి చేశారని, వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. 2వ ఏఎన్‌ఎం లను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన కోరారు. అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డికి వారు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్ర యాదవ్, ఏఎన్‌ఎం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పద్మ, జయమ్మ ,తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నేతలు, 2వ ఏఎన్‌ఎంలు

## నీరజ్ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 06) :** షాద్‌నగర్ పట్టణంలో బుధవారం శాస్త్ర హై స్కూల్‌లో జరిగిన నీరజ్ ఘటనపై ఏబీవీపీ విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వీరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందులో భాగంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్, జిల్లా కన్వీనర్ చందు, రాష్ట్ర కో కన్వీనర్ ప్రదీప్, సిటీ జాయింట్ సెక్రెటరీ పవన్, నగర కార్యదర్శి నవీన్ నాయక్, చాకలి మహేష్, నవీన్, కన్వీనర్ మహేందరన, వంశీ, రాకేష్, పవన్, మహేష్, విజయ్, జశ్వంత్ తదితరులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులపై యాజమాన్యం నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. పాఠశాలలకు పోటాపోటీగా విద్యార్థులపై చదువుల కోసం పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. గతంలో మేధా పాఠశాలలో కూడా విద్యార్థికి కరెంటు షాక్ తగిలితే, ఆ విద్యార్థికి న్యాయం చేయమని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపితే పోలీసు అరెస్టుతో మా గొంతు నొక్కే ప్రయత్నం చేశారని అన్నారు. విద్యార్థి నీరజ్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసేవరకు ఏబీవీపీ వెనకడుగు వేయదని అన్నారు.

**శాస్త్ర పాఠశాల ప్రిన్సిపల్‌ను తక్షణమే అరెస్టు చేయాలి**

బీసీ జేఏసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి.దామోదర్ యాదవ్

షాద్‌నగర్ పట్టణంలోని శాస్త్ర స్కూల్ యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి పాఠశాల ప్రిన్సిపల్‌ను అరెస్టు చేయాలని బీసీ జేఏసీ రం గారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి. దామోదర్ యాదవ్ డిమాండ్ చేశారు. గురు వారం విడుదల చేసిన ప్రకటనలో దామోదర్ యాదవ్ పేర్కొంటూ.. పట్టణంలో ఆయా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు నిబంధనలకు విరు ద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమయాలకు విరుద్ధంగా పాఠశాల లను నిర్వహించి విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ వారి మనోవేదనకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని సదరు పాఠశాలల అనుమతులను రద్దుచేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్ర పాఠశాల విద్యార్థి నీరజ్ ఆత్మహత్యపై పూర్తిగా విచారణ చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





శాస్త్ర పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

## గుర్తింపు రద్దు చేసే వరకు పోరాడతాం

### విద్యార్థి సంఘం నాయకుల అరెస్టు.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 6) :** షాద్‌నగరన నియోజకవర్గ కేంద్రంలో శాస్త్ర స్కూల్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థి నీరజ్ ఆత్మహత్య సంఘటనను నిరసిస్తూ అఖిల భారత విద్యార్థి సమైఖన (ఏఐఎస్ఎఫ్), ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌లు డిమాండ్ చేశారు. వేలకు వేలు ఫీజులు తీసుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ విద్యార్థుల శవాలను ఇంటికి పంపిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తక్షణమే శాస్త్ర స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల గేట్లు మూసి ఉండగా గోడలపై నుండి దూకి లోపలికి ప్రవేశించారు. దీంతో సీఐ విజయ్‌కుమార్ తదితర సిబ్బంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, సహాయ కార్యదర్శి ఆకాష్ సాయి, నరేష్, ఆమేర్, ఆకాష్, చౌహాన్, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు సుమేర్, శివ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

## బిసి మహిళా సంఘం అధ్యక్షురాలుగా కురువ శివలీల



**పెద్దేముల్,ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** పెద్దముల్ మండలం బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలుగా కురువ శివలీల నియామకం చేశారు. జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి చేతుల మీదగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, వికారాబాద్ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి, బీసీ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, నియోజవర్గ మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, పెద్దముల్ మండల్ బీసీ సంఘం అధ్యక్షులు శ్రవణ్ కుమార్, బిసి మహిళా సంఘం బషీరాబాద్ అధ్యక్షురాలు వీరమణి, బీసీ మహిళా ప్రతినిధులు లక్ష్మీనరసమ్మ, మంజుల, విజయలక్ష్మి, సోషల్ మీడియా ఇంచార్జి బస్వరాజ్, యువ నాయకులు కురువ మల్లేష్, జుంటుపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన శివలీలకు పలువురు అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీ సిబ్బంది అప్రమతంగా పనిచేయాలి

### వీధిలైట్లు, చెత్త, సాంటైజేలు పై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి

### మొయినాబాద్ మున్సుపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్

**మొయినాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** వీధిలైట్లు, వాటర్ వర్క్, సాంటైజేలు, చెత్తను, నిరంతర ప్రక్రియలో కార్మిక సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమతంగా ఉండి పనిచేయాలని, ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి మరమ్మతులు చేయాలని మొయినాబాదన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా మొయిజుద్దీన్ అన్నారు, గురువారం చిల్కూర్ మున్సుపల్‌లో వారు కార్మి సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటుచేశారు, ఈ సందర్బంగా వారితో మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ఎప్పటికప్పుడు, చెత్తను ఎత్తివేయాలని, కాలనీల్లో సాంటైజ్ చేయాలని, వీధిలైట్లును ఎప్పటికప్పుడు పరశీలించాలి, వాటర్ మిషన్ భగిరథ పైపులైన్లను ఎప్పటికప్పుడు పరీక్షించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు, మొయినాబాదన మున్సిపాలిటీ మ్యానేజర్ ఎస్.కె. జమీల్ హమ్మద్, వెంకటయ్య, ఎం.ఈ.పి.ఎం.ఎ సెక్షన్, సంధ్యరాణి రెవెన్యూసెక్షన్, సుదర్శన్ టౌన్ ప్లానింగ్ సెక్షన్, వెంకటేశ్వర్ రెడ్డి, సాంటైజన్ సెక్షన్, వెంకటేషం పాల్గొన్నారు,



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

## డబుల్ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాధ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ ప ఎలను త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు పంచాయతి రాజ్, ఆర్అండ్‌బి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో రెండు పడకల గదుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు జిల్లా లో 851 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తే పేదవారికి ఇండ్లు అందుబాటులోకి వస్తాయని, ఇండ్లకు నివాసయోగ్యంగా ఉండేందుకు అవసరమైన వాటర్ సప్లయ్, రోడ్లు , డ్రైనేజీ ,విద్యుత్, తదితర మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్ళాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వారిగా ఎక్కడ ఏ ఏ ఎనులు పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పురోగతిలో ఉన్నవి, పూర్తి కావలసినవి ఇంకా ఎన్ని ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, నిర్మాణంలో ఉనటువంటి ఇండ్ల ప ఎల ు వివిధ శాఖల సమన్వయంతో పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్‌డీఏ శ్రీనివాస్, హౌజింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, పంచాయతి రాజ్ ఈఈ ఉమేష్,ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ శ్రవణ్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అపరాల సాగుతో అధిక లాభాలు

### శాస్త్రవేత్త చంద్రకాంత్.. కంది పంట క్షేత్ర దినోత్సవం

**షాబాద్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** రైతులు అపరాల (పప్పు దినుసుల) సాగుతో అధిక లాభాలు అర్థిస్తారని రంగారెడ్డి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డా. చంద్రకాంత్ అన్నారు. మండలంలోని రేగడిదోస్వాడలో గ్రామంలో గురువారం కంది పంట క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. క్రీడా కృషి విజ్ఞాన కేంద్రం రంగారెడ్డి జిల్లా, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంది పంట క్షేత్ర దినోత్సవంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త డా. చంద్రకాంత్ పాల్గొని మాట్లాడారు. అపరాల(పప్పు దినుసుల) సాగు వల్ల అధిక లాభాలు ఆర్జిస్తారన్నారు. రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు ప్రయోజనాల గురించి వివరించడంతోపాటు భూసార పరీక్షల ద్వారా రైతులు విధిగా తమ నేల పరీక్షలు జరిపి పోషక లోపాలు సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు నేలను సారవంతంకు చేపట్టాల్సిన చర్యలు పశువుల ఎరువు, పచ్చిరొట్ట పైర్లు వేసి భూమిలో కలియ దున్నడం, జీవన ఎరువులు, పంట మార్పిడి, చెరువు మట్టి వంటివి రైతులు తమ నేల సారవంతం చేయుటకు విధిగా పాటించడంవల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి ఆశించిన దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా లో రైతులకు అందిస్తోన్న సేవలను వివరించారు. అదేవిధంగా కంది యాజమాన్య పద్ధతుల పై డా. గౌతమ్ చౌహాన్ రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు సురేష్ బాబు, వ్యవసాయ శాఖ రంగారెడ్డి జిల్లా ద్వార రైతులకు అందిస్తోన్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, టెక్నికల్ అధికారి రామక్రిష్ణ, మండల వ్యవసాయ అధికారి వెంకటేశం, సాయివర్ధన్, సాయికుమార్, రైతులు అనంతరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, మాధవ రెడ్డి, సురేష్, రఘు, మధుసూధన్ రెడ్డి , మాణిక్యం, వీర మల్లారెడ్డి, వివిధ గ్రామల రైతులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** మెనూ ప్రకారం భోజనం అందించాలి ఆహారంలో నాణ్యత పాటిస్తూ విద్యార్థులకు పోషకాహారం అందించాలని కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ఆదేశించారు. పట్టణం లోని జిల్లా పరిషత్ బాయ్స్ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ ఆకస్మిత తనిఖీ చేశారు కూరగాయలు బియ్యము వంట సామాగ్రిని పరిశీలిం చారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు అలాగే నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయా పనులు నాణ్యతగా ఉండాలని సూచించారు.

## విద్యార్థి నీరజ్ చనిపోయినా.. కళ్ళు చూస్తూనే ఉంటాయి



విద్యార్థి నీరజ్ (ఫైల్)

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 06) :** అవును మీరు విన్నది చదువుతున్నది నిజమే.. ప్రైవేటు పాఠశాల భవనం పై అంతస్తు నుండి కిందపడి చనిపోయిన నీరజ్ చనిపోయినా అతను చూస్తూనే ఉంటాడు.. ఎలా అనుకుంటున్నారు.. విద్యార్థి నీరజ్ కళ్ళను తన తండ్రి కోరముని హరిభూషణ్ దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చిన్నారి నీరజ్ కళ్లను దానం చేశారు. ఈవిషయాన్ని బీజేపీ యువ నాయకుడు ప్యాట అశోక్ మీడియాకు తెలిపారు. చనిపోయిన విద్యార్థి నీరజ్ కుటుంబ సభ్యులు అవయవ దానం కోసం ప్రాధాన్యత ఇచ్చారు. తమ కుమారుని కంటిచూపులు ఇతరులకు ప్రసాదిస్తూ వారు ఈ సమాజాన్ని చూడవచ్చన్న మంచి సదుద్దేశంతో కళ్లను దానం చేశారు. చనిపోయిన కుమారుడి ఆవేదనలలో ఒకవైపు సమాజ కోణంలో మరోవైపు ఆలోచిస్తూ ఎంతో బాధ్యతగా వ్యవహరించిన భాజతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కోరముని హరిభూషణ్ నిర్ణయం పట్ల పలువురు అభినందించారు. ఆయన కుమారుడి కళ్లను దానం చేయడం ఇతరులకు ఆదర్శమని అన్నారు.

## హైవే టోల్ పాస్ నిర్ణయం అభినందనీయం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** హైవే టోల్ పాస్‌లు ప్రవేశపెట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఎంతో అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. గురువారం కవాడిగూడలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదికి వార్షిక టోల్ గేట్ పాస్ మూడు వేలుగా, జీవితకాలపు పాస్ (15 సంవత్సరాలకు) 30వేలుగా ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తూన్నట్లు కేంద్ర మంత్రి గడ్కరీ ప్రకటించటాన్ని యావత్ భారతీయులు స్వాగతిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకే ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందని, ఈ పాస్‌లతో పదే పదే రీచార్జి చేసుకునే అవసరం ఉండదని, టోల్ గేట్స్ వద్ద వాహనదారులు నిరీక్షించాల్సిన ఇబ్బంది కూడా ఉండదని అన్నారు. కొత్త వాహనాలు కొనే ముందే జీవిత కాలపు పాస్‌లను కొనే విధంగా ఉంటే వాహనదారులకు ఇంచా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. టోల్ గేట్స్ వద్ద ప్రయాణీకుల సౌలభ్యం కోసం నిబంధనల ప్రకారం అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### డ్రైనేజీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : కొంతం దీపిక



మారేడ్‌పల్లి ఎల్.శంకర్ నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి డ్రైనేజీ, ఓపెన్ నాలా సమస్యలతో తమ బస్తీ మురికినీటితో జలమయం అవుతుందని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమె జిహెచ్ఎంసి, జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



న్యూ అల్లాపూర్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తాము అన్ని వేలల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తగిన విధంగా కృషి చేయటం జరుగుతుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. బస్తీలో జేకే పాయింట్ నుంచి కూబా మజీద్ చౌరస్తా వరకు డ్రైనేజీ సమస్య ఉందని అదేవిధంగా పలు గల్లీలలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పనులు చేపట్టడంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించ వద్దని ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించే దిశగా తాము అహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్ ఏఈ రంజిత్ వాటర్ వర్క్స్ మేనేజర్ అన్వేద్, సయ్యద్ నజీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్వాజా వెంకటదాసు దర్గా వార్షికోత్సవం

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** బోరబండలోని క్వాజా వెంకటదాసు దర్గా(పీలి దర్గా) 38వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఆరాధన ఉత్సవాల సందర్భంగా దర్గా ప్రాంతంలో రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి ముస్తాబు చేశారు. ప్రతి ఏట శివరాత్రికి 20 రోజుల ముందు ఆరాధన ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితీ వివిధ మతస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం వలన పీలి దర్గా ఉత్సవాలు మత సామసరస్యాన్ని చాటుతున్నాయని ట్రస్టు చైర్మన్ ఇ.శ్రీనివాస్ గౌడ్ చిస్తి తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వట్ పల్లిలో కొలువైన హజరత్ సయ్యద్ షామహమ్మద్ క్వాజా ఆయుబ్ సాహెబ్ చిల్లా చిస్తి ఉన్‌నయిబి కలందర్ మీర్జాయి రహ్మతుల్లా అలయ్ దర్గాకు ప్రతి రూపాల్ని సైట్3లో 38 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి శివరాత్రికి ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. నగరంలోని ఆగాపుర, బోయగూడ దర్గాలకు చెందిన పీఠాధిపతులు హాజరయ్యారు. భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలతో పాటు కురాన్ పటనం ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భోజనంతో పాటు వసతులను ఏర్పాటు చేశారు. గురువారం ముగింపు సందర్భంగా సమాప్త ఆరాధన, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

## సమాజంలోని ప్రతిఒక్కరూ చదువుకోవాలి

**-చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ**



చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీకి మెమోంటోను ప్రధానం చేనస్తున్న మదీనా మిషన్ హైస్కూల్ డైరెక్టర్ మహ్మద్ ఖాలీద్ అన్సారీ

**చార్మినార్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతీ ఒక్కరూ చదువు కోవాలని చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ అన్నారు. పాతబస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో గురువారం మదీనా మిషన్ హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. విద్యార్థులకు ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ సర్టిఫికెట్లతో పాటు మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణ, పట్టుదల తో చదువుకోవాలని తెలిపారు. బహదూర్‌పుర మండలం ఉప విద్యాశాఖాధికారి కె.పాయ్య నాయక్ మాట్లాడుతూ నేడు విద్యలో పోటీ బాగా పెరిగిందని విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఘాన్సీబజార్ డివిజన్ ఎంఐఎం ఇంఛార్జి సాహిల్ అక్బర్, మదీనా మిషన్ హైస్కూల్ డైరెక్టర్ మహ్మద్ ఖాలీద్ అన్సారీ పలు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## గుడికి అని వెళ్లిన మహిళ అదృశ్యం

**ముషీరాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** గుడికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన మహిళ కనిపించకుండా పోయిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం బండి ప్రవీణ్‌కుమార్(37) తన భార్య అశ్విని (27), ఇద్దరు పిల్లలతో కలసి కవాడిగూడలోని తాళ్లబస్తీలో నివసిస్తున్నాడు. ఈనెల 4వ తేదీ ఉదయం అశ్విని గుడికి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లింది. గుడికి వెళ్లిన అశ్విని తిరిగి రాకపోవటంతో ప్రవీణ్‌కుమార్ తెలిసిన ప్రదేశాలలో, బంధువులు, స్నేహితులను విచారించినా ఫలితం లేకపోవటంతో ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

## బిసిలను అన్ని రకాలుగా మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిసిలను తగ్గించడానికి సిఎం సామాజికవర్గానికి చెందిన పెద్దల హస్తం ఉంది**

**-పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్-బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్**





సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్లు మురళీమనోహర్, తిరుమలి, సింహాద్రి, సమ్మయ్య, సతీష్‌కొట్టే తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అన్ని రకాలుగా మోసగించిందని పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విమర్శించింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొ. తిరుమలి, ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమయ్య, సతీష్‌కొట్టేలు మాట్లాడారు. సమగ్ర కులగణనలో బీసీలను కావాలనే విస్మరించారన్నారు.. 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణనలో 51 శాతం ఉన్న బీసీలు 2024 నాటికి పెరగాలని, కాని సుమారు 40 లక్షల మంది జనాభా తగ్గినట్లు నివేదికలో ఇచ్చారని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగానే చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసి ఆరు పత్రాల్లో అన్ని అబద్దాలే ఉన్నాయని, బీసీలతో పాటు ఎస్సీ, మైనార్టీలు తగ్గినట్లు పేర్కొన్నారని, ఇది ఎంత వరకు సమంజసమన్నారు. సమగ్ర కులణనకు ముందు కనీసం నిపుణుల సలహా తీసుకోలేదని, మొదటిగా డెడికేటెడ్ కమిటీ ద్వారా చేస్తామని చెప్పి, ఆ తర్వాత బీసీ కమిషన్ ద్వారా చేస్తామని ప్రకటించారని, చివరకు ప్లానింగ్ కమిషన్ ద్వారా కులగణన చేపట్టారన్నారు. ఇందులోనూ అగ్రకులానికి చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించారని, బీసీలు తగ్గిపోవడానికి ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో పూర్తిగా భ్రష్టుపట్టిందని, అసెంబ్లీ చూస్తేనే వారి పాలనకు అద్దం పడుతుందన్నారు. సమగ్ర సర్వేలో ప్రభుత్వంతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ హామీని ప్రకటించిన ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ కూడా ఫేయిల్ అయ్యారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం ఓసీల సంఖ్య పెంచారని ఆరోపించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమయ్య , ప్రొఫెసర్ రాధాకృష్ణ, తుల్జారాంసింగ్, ప్రొఫెసర్ నరేంద్రబాబు, పృథ్వీరాజ్‌యాదవ్, సతీష్‌కొట్టె తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారానే విద్యార్థుల నైపుణ్యత పెంపొందుతుంది : శివరాత్రి యాదగిరి



క్రీడాపోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, అసోసియేషన్ ప్రతినిధులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ప్రధానభూమిక పోశిస్తాయని తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో తెలంగాణ రికగ్నైజ్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశభవిష్యత్ క్రీడలపైనే ఆధారపడి వుందన్నారు. విద్యార్థులు శారీరక, మానసిక వికాసానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీల నిర్వాహణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేట్ నిర్వాహణతో విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పెంపొందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలను మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిటరల్ స్పోర్ట్స్ మీట్‌లో కార్పొరేటర్లు రావుల శేషగిరి రావు, మంత్రి సత్యనారాయణ, భారతీయ జనతాపార్టీ మేడ్చెల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి భరత్ సింహ్మారెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, కాంటెస్టెడ్ శాసనసభ్యులు సంజీవరావు, ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస చారి, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, నర్సిరెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి నాగరాజ్, కోశాధికారి పరుశరామ్ గౌడ్ పాల్గొన్నారు. గురువారం లిటరల్ స్పోర్ట్‌మీట్‌లో భాగంగా 100మీటర్ల రన్నింగ్, డిస్‌ప్లే, మార్చ్‌ఫాస్ట్, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి : మంత్రి సీతక్క

**ఎలక్ట్రిసిటీ దివ్యంగ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ**



డైరీ ఆవిష్కరిస్తున్న సీతక్క, శ్రవణ్‌కుమార్, రోషన్, సాంబశివరావు తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** దివ్యంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గురువారం ప్రజాభవన్‌లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ దివ్యంగ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న దివ్యంగుల సమస్యలను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్తానని తెలిపారు. యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు శ్రవణ్ కుమార్, ఇందూర్ రోషన్ లు దివ్యంగ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ల విషయం లో తమకు ప్రాధాన్యత దక్కేలా చూడాలని, దివ్యంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కని కోరగా ఆమె సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి సాంబశివరావు, గౌతమ్ నాగ్, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాస సందర్బంగా మక్కామసీదులో ఏర్పాట్లు చేయాలి

**యాకుత్‌పుర,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** రంజాన్ మాసంలో పాతబస్తీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని చార్మినార్ నియోజక వర్గం ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న రంజాన్ మాసం సందర్బంగా గురువారం ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్, బల్దియా, విద్యుత్, వాటర్ వర్క్స్, మైనార్టీ విభాగం, పోలీస్ శాఖకు చెందిన అధికారులతో కలిసి చారిత్రక మక్కామసీదును సందర్శించారు. అనంతరం మక్కామసీదు సూపరింటెంట్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సమావేశంలో చార్మినార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్కామసీదులో జరగ వలసిన అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించి రంజాన్ మాసం ప్రారంభానికి ముందు పూర్తి చేయాలని వివిధ శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న, టిఎస్‌పిడిసిఎల్ సౌత్ జోన్ ఎస్ఈ సోమిరెడ్డి, చార్మినార్ డిఇ శ్రీధర్, చార్మినార్ ఏసిపి చంద్రశేఖర్, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ పి.చంద్రశేఖర్, చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్, చార్మినార్ ఎడిఇ మహ్మద్ మక్సూద్‌తో పాటు బల్దియా, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, ఘాన్సీబజార్ డివిజన్ ఎంఐఎం ఇంఛార్జి సాహిల్ అక్బర్, మక్కామసీదు సూపరింటెంట్ ఎంఎ ఖాదర్ సిద్దిఖిలు పాల్గొన్నారు.

### చాంద్రాయణగుట్టలో ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయాలి



చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్

**యాకుత్‌పుర,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను గురువారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. పాతబస్తీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని బోయ నగేష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను కోరారు. ఈ విషయమై చైర్మన్ మెట్టు సాయి కుమార్ సానుకూలంగా స్పందించారని, ఫిష్ మార్కెట్ ఏర్పాట విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్తానని హామి ఇచ్చారని బోయ నగేష్ తెలిపారు.

## 'ప్రాణాపాయం' నుండి కాపాడేదే హెల్మెట్

**-బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హానుమంతరావు**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** వాహనంలో హెల్మెంట్ వుండికూడా ధరించకపోవడం ఎంతటి ప్రమాదానికి కారణమనే విషయమై అవగాహన అవసరమని బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ హనుమంతరావు వివరించారు. గురువారం రాత్రి ప్రత్యేక డ్రైవ్‌ను జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్‌తో కలిసి ప్రత్యేకకార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. అపరాధ రుసుము లేదూ,,శిక్షలు, జరిమానాలు అంతకంటేలేవు. కానీ పోలీసులు హెల్మెంట్‌లేకుండా వాహనాలు నడిపే ద్విచక్రవాహనదారులను నిలిపి వివిధ అంశాలపై వాహనదారులకు వివరించి తెలిపారు. హెల్మెంట్ లేకుండా వచ్చినవారికి, హెల్మెంట్‌లు వుండికూడా ఉపయోగించకుండా వాహానానికి ఏలాడదీసినవారితో పాటు హెల్మెంట్‌లను అప్పటికప్పుడు తెచ్చుకునేలా చర్యలు తీసుకుని దాని ప్రాముఖ్యతను వాహానదారులకు కూలంకశంగా బాలానగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ హానుమంతరావు వివరించారు. ఈసందర్బంగా ప్రజల్లో పూర్తి అవగాహణ కలిగేవరకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్‌కు ఆదేశించారు. హెల్మెంట్‌లను అప్పటికి అప్పుడు కొనుగోలు చేసేకన్నా ప్రతిహాణ దారుడు హెల్మెంట్ ధారణ ఒక సాధారణ విషయంగా గుర్తించి వినియోగించాలని ఆయన సూచించారు. ఈసందర్బంగా జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాతబస్తీలో డిసిఎం డ్రైవర్ దారుణ హత్య

**చార్మినార్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో ఓ డిసిఎం డ్రైవర్ దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం......పాతబస్తీ ఇంద్రానగర్‌కు చెందిన షేక్ షాబాజ్ (24) వృత్తి రీత్యా డిసిఎం డ్రైవర్‌తో పాటు లేబర్ పనులు చేస్తుంటాడు. అదే బస్తీకి చెందిన ఆజం అలీ (23). అయూబ్ (22). అమీర్ (23)లు షేక్ షాబాజ్ స్నేహితులు. స్నేహితులు కూడ లేబర్ పనులు చేస్తుంటారు. కాగా గురువారం సాయంత్రం మూడు గంటల సమయంలో షేక్ షాబాజ్‌కు ఆజం అలీతో చిన్న విషయమై గొడవ జరిగింది. కొంత సమయం తర్వాత తాగి వచ్చిన ముగ్గురు స్నేహితులు షేక్ షాబాజ్‌ను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. అక్కడ షాబాజ్ అతని ముగ్గురు స్నేహితులు గొడవ పడ్డారు. ముగ్గురు స్నేహితులు కలిసి డిసిఎం డ్రైవర్ షాబాజ్‌ను కత్తితో పొడవటంతో సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన షేక్ షాబాజ్ మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. హత్య చేసిన నింధితులు పరారీలో ఉన్నారు. ఈ కేసును బండ్లగూడ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్యాంకుపై నుంచి దూకేందుకు మహిళ యత్నం ..రక్షించిన పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** వాటర్ ట్యాంకుపైకెక్కిన ఓ మహిళ కిందకు దూకుతానంటూ హల్చల్ చేసిన ఘటన.. జగద్గిరిగుట్ట సమీపంలోని వెంకటేశ్వరనగర్లో చోటు చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట సమీప వెంకటేశ్వరనగర్లో రాధిక (40) తన పదేండ్ల కుమారుడితో కలసి నివాసముంటోంది. ఒంటరి మహిళ అయిన ఆమె తరచూ ఇంటి యజమానులు, కల్లు కంపౌండ్లవద్ద, పరిచయస్తులతో గొడవ పడేది. తనకు ఇతరులు అన్యాయం చేశారంటూ పలుసార్లు పోలీస్ స్టేషన్ వచ్చి హడావుడి చేసేది. ఈ నేపథ్యంలో గురువారం తన కుమారుడికి ఆధార్‌కార్డు ఇవ్వాలంటూ స్థానికంగా ఉన్న ఈసేవ కేంద్రానికి వెళ్లింది. బర్త్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలతో దరఖాస్తు చేయాలని ఈసేవ కేంద్రంలోని సిబ్బంది సూచించారు. అవేవీ లేకుండా ఆధార్ ఇవ్వాలని వాదనకు దిగింది. ఆపై తన కుమారుడిని వెంటపెట్టుకుని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయ పరిసరాల్లోకి వెళ్లింది. సమీపంలోని వాటర్ ట్యాంకు పైకెక్కిదూకుతానని బెదిరించింది. అక్కడివారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు చేరుకోగా ట్యాంకర్‌పై వేలాడుతూ కనిపించింది. దీంతో పోలీసులు ఆమెకు నచ్చజెప్పి రెయిలింగ్ నుంచి పైకిలాదారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి మరోసారి ఇలాంటి ప్రయత్నాలు చేయవద్దని కౌన్సిలిర్గ్ ఇచ్చారు.

## ఈనెలాఖరులో " ఎస్సీ రిజర్వేషన్ల విజయోత్సవ సభ "

**-ఖర్గే, రాహుల్ గాంధీలకు ఆహ్వానం : దేవని సతీష్ మాదిగ**





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న సతీష్‌మాదిగ, స్వామి, మేరీ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించుకుంటామని అందు ఈనెలాఖరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఈ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ లు ఆహ్వానిస్తామని ఎమ్మార్పీఎస్ ఫౌండర్ సెక్రటరీ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...వర్గీకరణ పేరుతో రాజకీయాలు చేయడం మందకృష్ణ మాదిగ ఇకనైనా మానుకోవాలని సూచించారు. మాదిగల జీవితాలలో వెలుగులు నింపిన నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ కావడం మందకృష్ణకు ఇష్టం లేదని వర్గీకరణ అయితే అయన దుకాణం మూసుకుపోతుందన్న భయంతో ఉన్నారన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు మాదిగ బిడ్డలను ఒకే అంశంపై మభ్యపెట్టి సమస్య పరిష్కారం అయినా ఇంకా గిల్లికజ్జాలు పెట్టే ఆలోచనలో ఉన్నాడని మండిపడ్డారు. పోరాటాలతో అలసిపోయిన మాదిగ బిడ్డలను అభివృద్ధి వైపు అడుగులు వేసేలా సహకరించాలని యావత్ మాదిగ సమాజం వర్గీకరణ పూర్తి అయిందని సంతోషం వ్యక్తం చేస్తుంటే మందకృష్ణ నేతకాని, మాల కులాల మధ్య చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మందకృష్ణకు చిత్తశుద్ధి ఉంటే బిజెపి పాలిత రాష్ట్రాల్లో వర్గీకరణ చేసేలా ఒత్తిడి చేయాలని సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. నెలాఖరులో నిర్వహించే జయోత్సవ 20 లక్షల మంది ఈసభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నేతలు చింత స్వామి మాదిగ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో రహదారుల పక్కన బెల్టుషాపులు

**-ఉదయం 6 గంటల నుంచే మద్యం విక్రయాలు**

**-దాడులు చేసి పోలీసులకు అప్పగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది**



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** కొండాపూర్‌లోని ఓ ప్రధాన రహదారి పక్కన తోపుడు బండి మీద మద్యం విక్రయిస్తూ, పక్కనే ఉన్న గుడిసెల్లో బెల్టుషాపు నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచే మందుబాబులకు మద్యం అందుబాటులో ఉంచి విక్రయాలు చేపడుతున్నారు. రహదారి పక్కన ఉన్న ఈ తోపుడు బండ్ల తొలగింపు కోసం వెళ్లిన జీహెచ్ఎంసీ సిబ్బంది బెల్టుషాపులను గుర్తించి గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని 92మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఓ మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండాపూర్ జెవిజి హిల్స్ రహదారికి ఆనుకొని ఇళ్ల మధ్య, రహదారి ఫుట్ పాత్ మీద పగలు,రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయాలు చేపడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులకు పిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ శ్రీకాంత్ గురువారం తెల్లవారు జామున 6 గంటల ప్రాంతంలో తనిఖీకి వెళ్లారు. జెవిజి హిల్స్ రహదారి ఫుట్‌పాత్ మీద ఉన్న తోపుడు బండిలో 10 విస్కీ క్వార్టర్ సీసాలు లభించాయి. దీంతో వాటిని అధికారులు ద్వంసం చేశారు. అనంతరం రాజరాజశ్వర కాలనీ రహదారికి ఆనుకొని ఓ గుడిసెలో సైతం మద్యం విక్రయాలు చేపడుతున్నారని సమా చారం అందుకున్న జీహెచ్ఎంసీ సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా, రహదారికి ఆనుకొని ఉన్న గుడిసెలో 92 విస్కీ మద్యం క్వార్టర్ సీసాలు లభించాయి. గుడిసెలో ఓ వైపు సిట్టింగ్ ఏర్పాటు చేయగా, ఉదయం 6 గంటలకే మందుబాబులు మద్యం సేవిస్తూ కనిపించారు. దీంతో డిహెచ్ఓ శ్రీకాంత్ డయల్ 100 ద్వారా గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు 92 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని బెల్టుషాపు నిర్వహిస్తున్న మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు గచ్చిబౌలి పోలీసులు సదరు మహిళ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రిజం పబ్ కాల్పుల కేసు...

**-బత్తుల ప్రభాకర్ స్నేహితుడు అరెస్టు**

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** గచ్చిబౌలి ఐటి కారిడార్‌లోని ప్రీజం పబ్ వద్ద చోటుచేసుకున్న కాల్పుల ఘటనలో పోలీసులు మరొకరిని అరెస్టు చేశారు. అరెస్టు చేసేందుకు వెళ్లిన సిసిఎస్ పోలీసుల మీద కాల్పులు జరిపిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, ప్రభాకర్ స్నేహితుడిని సైతం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న రంజిత్‌ను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కాల్పులు జరిగిన రోజు రంజిత్ కారులో ప్రభాకర్‌ను ప్రీజం పబ్ వద్ద వదిలి వెళ్లినట్లు తెలుసుకున్న పోలీసులు రంజిత్‌ను అదుపులోకి తీసుకోగా పలు విషయాలు వెలుగు చూశాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రంజిత్ ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా 2023లో బస్సులో నగరానికి వస్తున్న రంజిత్‌కు అదే బస్సులో వస్తున్న బత్తుల ప్రభాకర్ పరిచయం అయ్యాడు. ఈ పరిచయం కాస్తా స్నేహంగా మారింది. తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ప్రభాకర్‌కు రంజిత్ ఆశ్రయం కల్పించాడు. నార్సింగిలోని ఓ ఖరీదైన ప్లాట్‌లో అద్దెకు ఉంటున్న వీరు ప్లాట్‌లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అద్దెకు తీసుకువచ్చినట్లు తేలింది. తనపేరు మీద ఉన్న బ్యాంకు ఖాతాలతో బత్తుల ప్రభాకర్ లావాదేవీలు నిర్వహించుకునేందుకు సహకరించాడు. ప్రభాకర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అనే విషయం తెలిసే రంజిత్ అతనికి సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఏ విధంగానూ పోలీసులు తన ఆచూకీ కనిపెట్టకుండా జాగ్రత్త పడే ప్రభాకర్ గత సంవత్సర కాలంగా రంజిత్ బ్యాంకు అకౌంట్‌ను, మొబైల్ వ్యాలెట్లను, డెబిట్ కార్డులను ఉపయోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో పాటు బీహార్‌లో ఆయుధాలు కొనుగోలు చేసేందుకు బత్తుల ప్రభాకర్‌కు రంజిత్ సహకరించినట్లు తెలుస్తుంది. ప్రభాకర్‌తో పాటు రంజిత్ సైతం బీహార్ వెళ్లినట్లు విచారణలో తేలింది. దీంతో రంజిత్‌ను ఈ కేసులో ఏ2గా గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో పాటు ఆయుధాల కొనుగోలులో సహకరించిన మరో స్నేహితుడు రవి పరారీలో ఉండగా, బీహార్‌లో ప్రభాకర్‌కు ఆయుధాలు సమకూర్చిన అన్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## మత్స్య మహిళల జాతీయ సదస్సు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో మత్స్య మహిళల జాతీయ సదస్సు, అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రెండు రోజుల పాటు జరుగుతాయని జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా తెలిపారు. గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మొదటిరోజు దేశం లోని మత్స్య మహిళల సమస్యలపై చర్చించడానికి జాతీయ సదస్సు నిర్వహణకు నగరం వేదిక కావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె కె హేమలత, అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యద ర్శులు దేబుశేషు బర్మన్, పి. స్టాన్లీ, కేరళ రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ టి.మనోహరన్, దేశ వ్యాప్తంగా ఉన్న మత్స్య మహిళలు, జాతీయ నేతలు హాజరవుతున్నారని తెలి పారు. ఈ జాతీయ సదస్సు, సమావేశాలలో దేశ వ్యాప్తంగా ఉన్న మత్స్యకార మహిళల సమస్యలపై, మత్స్యకారుల స్థితిగతులను చర్చిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో మత్స్యరంగానికి తీవ్రఅన్యాయం జరిగిందని, కేవలం రూ.23 వెల కోట్ల కేటాయించడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మత్స్య మహిళ ఆర్గనైజిం గ్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ బక్కి బాలమణి, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో కన్వీనర్ చంద్రి పుష్ప, కుంట పుష్ప లత, జిల్లా కో కన్వీనర్ కర్రెల్లి నవనీత, బుడాల లక్ష్మీ, నీల గిరి రజనీ, తదితరులు పాల్గొన్నారు.

## ఐకార్ నార్మ్‌కి గోల్డెన్ సర్టిఫికెట్





**అత్తాపూర్ ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం డిపార్ట్మెంట్ ఆఫ్ హార్టికల్చర్(ఉద్యానవన శాఖ), తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గార్డెన్ ఫెస్టివల్‌ను రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహించారు. 2024 సంవత్సరానికి, ఐకార్ నార్మ్‌కి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ కేటగిరిలో గోల్డెన్ సర్టిఫికెట్ పొందింది. ఎస్ ఈశ్వరయ్య మెమోరియల్ రోలింగ్ కప్పు కూడా పొందారు. ఈ కప్పు గార్డెన్స్ మేనే జ్మెంట్ బై సెంట్రల్ గవర్నమెం ట్ ఆర్గనైజేషన్ క్యాటగిరిలో డైరెక్టర్ నార్మ్‌కు ఇచ్చారు. నార్మ్ తరపున ఈ అవార్డుని వివేక్ పుర్వార్, డా.విజేందర్ రెడ్డి, డా. లక్ష్మీణ్ అహిరే , కీర్తి రంజన్ అందుకున్నారు. ఈ అవార్డుని యాస్మిన్ భాష, ఐఎఎస్, మరి యు డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అండ్ సెరికల్చర్, తెలంగాణ ప్రభు త్వం ద్వారా అం దజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ గవర్న మెంట్ ఆర్గనైజేషన్, స్టేట్ గవర్న మెంట్ ఆర్గనైజేషన్, ప్రైవేట్ సంస్థలు ,ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ లు పాల్గొంటారు.

## లక్ష డప్పులు,వేయ్యి గొంతుల కార్యక్రమానికి తరలివెళ్లాలి



**అత్తాపూర్ ఫిబ్రవరి6,ప్రభాతవార్త :** పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు, వేయిల గొంతుల కార్యక్రమానికి భారీగా తరలివెళ్లాలని పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు పేర్కొన్నారు. కావేరి దవలపర్స్ మార్కెటింగ్ అధినేత గుంటి రాజు కుమార్ , పట్టణ మాజీ అధ్యక్షులు జోగి శేకర్ మాదిగతో కలిసి జై భీమ్ జై రామ్ సంఘం ప్రేమావతి పేట్ గ్రామానికి దప్పులు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....ఎస్సీ వర్గీకరణ అంతిమ లక్ష్యమని లక్ష దప్పులు, వేయ్యిల గొంతుల కార్యక్రమానికి రాజేంద్రనగర్ నుండి పెద్ద తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షుడు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఉపేందర్, సుమన్, గౌతమ్, జనార్దన్, ప్రసాద్, కోరని టిల్లు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలందించేందుకు కృషి

**ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు**



ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దేముల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు తనవంతు కృషిచేస్తానని తాండూరు ఏబ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు అన్నారు. గురువారం ఎల్ఎన్ఆర్ యువసేన అధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నట్లు తనవంతు పేద ప్రజలను ఆదుకునేందుకు కృషిచేస్తున్నానని అన్నారు. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలోకొంత పేదలకు సహాయం చేయాలని భావించి అందుకు మునుముందు కూడా ఇలాంటి సేవలు కొనసాగిస్తానని అన్నారు. ఉచిత వైద్యసేవలు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలకాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్‌గుప్తా, బిసిసెల్ కార్యదర్శి ఆనంద చారీ, గ్రామకమిటీ అధ్యక్షుడు మైపూస్, మాజీ కోఆప్షన్ సభ్యులు నసీర్, మాజీ సర్పంచ్ బోయిని నారాయణ, మాజీ యంపిటిసి వై.శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఖలీల్, సీనియర్ నాయకులు రాము నాయక్, తెరువటి నర్సిములు, మోహిద్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన వాలీబాల్ టోర్నీ

**-పురుషుల విభాగం విజేత నరేందర్‌రెడ్డి టీం**
**-మహిళల విభాగంలో శాట్ అకాడమీ**



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీసర్పంచ్ గోదాదేవిసత్యం

**ఆమనగల్లు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నీ ప్రశాంతంగా ముగిసింది. శ్రీఅలివేలు మంగ శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గ్రామ తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం ఆధ్వర్యంలో 4వ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. పురుషులు, మహిళల విభాగంలో వేరువేరుగా పోటీలు నిర్వహించారు. కాగా టోర్నీ మొత్తం ఉల్లాసభరితంగా జరిగిందని, నాలుగవ ఏడాది కూడా మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు. కాగా పురుషుల విభాగంలో ఫైనల్‌లో ఆకుతోటపల్లి నరేందర్‌రెడ్డి జట్టు, హేట్రో జడ్చర్ల మధ్య ఫైనల్ పోరు రసవత్తరంగా జరిగింది. చివరికి ఆకుతోటపల్లి నరేందర్‌రెడ్డి జట్టు టోర్నీ విజేతగా నిలిచింది. హేట్రో జడ్చర్లటీం ద్వితీయం, తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. అలాగే మహిళల విభాగంలో సాట్స్ అకాడమీ, కోటి ఉమెన్స్ జట్ల మధ్య జరగగా, తుదకు సాట్స్ అకాడమీ ప్రతిభ చాటి టోర్నీ కప్పును కైవసం చేసుకుంది. కోటి ఉమ్మెన్స్ టీం రన్నరఫ్, కరీంనగర్ టీం తృతీయ, సత్యం టీం నాలుగవ స్థానంలో నిలిచాయి.

### టోర్నీ నిర్వహణతో శెట్టిపల్లికి గుర్తింపు

ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శ్రీఅలివేలు మంగ శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మారుమూల గ్రామమైన శెట్టిపల్లికి ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆగ్రామ తాజామాజీ సర్పంచ్ గోదాదేవిసత్యం అన్నారు. వివిధ ప్రాంతాల క్రీడాకారులు, ప్రేక్షకులు రావడం శుభపరిణామమని, నాలుగేళ్ళ నుండి వరుసగా వాలీబాల్ టోర్నీని విజయవంతం చేయడం అభినందనీయమని నిర్వహకులను కొనియాడారు. క్రీడలు ఎక్కడ నిర్వహించామా అన్నది కాదని, దానిని ఎంతవరకు విజయవంతం చేస్తున్నామనే విషయం గొప్పదన్నారు. ఓపెన్ టు ఆల్ టోర్నీకి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన క్రీడాకారులకు సమకూర్చిన సౌకర్యాలు కూడా అభినందనీయమని గోదాదేవిసత్యం కొనియాడారు. అనంతరం టోర్నీ విజేతలకు నగదు, షీల్డులు ముఖ్య అతిథులు పాపిశెట్టి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగిరిశెట్టి సత్యం, సింగిని శ్రీనివాస్, కోట్ల జగన్మోహన్‌తో కలిసి గోదాదేవి సత్యం అందజేశారు. కార్యక్రమంలో మహమూద్, గాజుల సురేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## అదనపు బస్సు కేటాయించడం హర్షణీయం

**టిజిఒ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కె.రామారావు,శ్రీనేష్‌కుమార్ నోరి**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

ప్రజలు, అధికారుల రవాణా ఇబ్బందులు తెలుసుకొని రంగారెడ్డి జిల్లాకలెక్టర్ కార్యాల యానికి అదనపు బస్సు కేటాయించడం పట్ల రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టిజిఒ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.రామా రావు, శ్రీనేష్‌కుమార్ నోరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసంద ర్భంగా టిజిఒ నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల నూతనంగా ప్రారంభించిన మిధాని డిపోనుండి రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి మధ్యాహ్నం2.40కి నడుస్తున్నబస్సుతో పాటు అదనంగా సాయంత్రం 6:00 గంటలకు మరోబస్సును కేటాయించినట్లు తెలిపారు. టిజిఒ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో రంగారెడ్డిజిల్లా గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఆద్వర్యంలో గత కొన్నిరోజులుగా అదనపు బస్‌సర్వీసులను రంగారెడ్డి కలెక్టరేట్‌కి కేటాయించాలని రోడ్డురవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేయడంతో ఈబస్సు సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిజిఒ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## యుటిఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

ప్రస్తుతం జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణరాష్ట్ర ఐకో ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరిచిన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి రాములయ్య అన్నారు. గురువారం తలకొండపల్లి మండలకేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయులందరూ ఓటువేసి గెలిపించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీస్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా కేవలం వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గం వానికి మాత్రమే యూటీఎఫ్ తరఫున అభ్యర్థిని నిలబెట్టామని గతంలో గెలిచి అనేక ఉపాధ్యాయ సమస్యలపై ప్రశ్నించిన నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో తలకొండపల్లి మండల యూటీఎఫ్ అధ్యక్షులు విష్ణుమూర్తి, ప్రధానకార్యదర్శి సంతోష్‌కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నర్సరీ పరిశీలన



**ఆమనగల్లు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి సమీపంలోని ఆమనగల్లు మున్సిపాలిటీ నర్సరీ కేంద్రాన్ని మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి బి. శ్రీనివాస్ గురువారం కమీషనర్ శంకర్‌నాయక్‌తో కలిసి సందర్శించారు. నర్సరీ అంతటా తిరిగి చూసి మొక్కలను పరిశీలించారు. మొక్కల రకాలు, సంఖ్యపై ఆరా తీశారు. మొక్కల పెంపకంలో అలసత్వం వహించరాదని సూచించారు. వచ్చే వర్షాకాలం నాటికి ప్రతిమొక్క జీవంతో ఉండాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణను బాధ్యతతో స్వీకరించి ప్రభుత్వ ఆశయాలను సాధించాలని శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 5శాతం రిజర్వేషన్లు అమలు చేయండి



**ఆమనగల్లు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ ప్రకటించిన విధంగా ఆమనగల్లు మండలంలో అమలు చేయాలని బంజార దివ్యంగ్ ఐక్య సమితి గురువారం స్థానిక ఎంపీడీఓ కుసుమ మాధురిని కోరింది. బిడీఐఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాత్లావత్ రమేశ్‌నాయక్, వైస్ ప్రెసిడెంట్ వద్యావత్ శ్రీనునాయక్, విజయ్‌రాథోడ్, బిక్కు, రాములు బృందం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ మాధురి కుసుమను కలిసి వినతిపత్రం అందజేశారు. దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు ప్రభుత్వం తీసుకున్న 5శాతం రిజర్వేషన్ నిర్ణయం ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుందని తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక దర్గాలు



**ఆమనగల్లు, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** మతసామరస్యం, సోదరాభావం పెంపొందించుటకు ప్రతీకగా దర్గాలు నిలుస్తాయని శెట్టిపల్లి గ్రామతాజా మాజీ సర్పంచ్ ఎగరిశెట్టి గోదాదేవిసత్యం అన్నారు. సయ్యద్ దావల్ పీరా దర్గాను గ్రామస్థులతో కలిసి గోదాదేవిసత్యం సందర్శించి పాతియాలు ఇచ్చారు. ఈసంధర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గాల విశిష్టతలను కొనియాడారు. కార్యక్రమంలో సింగిని శ్రీనివాస్, సయ్యద్ దావుల్‌పాష, షఖీల్, షరీఫ్, షఫీ, చిక్కుడు నర్సింహ్మ, ముత్తోజు పెద్దాచారి, సాయి దినేష్, సయ్యద్ రంజాన్, షకీల్, షరీఫ్, షఫీ, జెల్ల మహేశ్, జంగయ్య, నాగేశ్, శ్రీకాంత్, సాయి తదితరులు ఉన్నారు.

## శాస్త్ర స్కూల్ ఘటన బాధాకరం

**-ఫరూఖ్‌నగర్ మండల ఎంఈఓ మనోహర్**



ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తున్న ఎంఈఓ

**షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త):** విద్యార్థులపట్ల స్కూల్ యాజమాన్యం సున్నితంగా వ్యవహరించాలని, అవాంఛనీయ సంఘటనలు, ఇలాంటిఘటనలు జరిగితే కఠినచర్యలు తీసుకుంటామని ఫరూఖ్‌నగర్ మండల ఎంఈఓ మనోహర్ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలను హెచ్చరించారు. బుధవారం సాయంత్రం శాస్త్ర పాఠశాలలో విద్యార్థి మృతిచెందిన సంఘటన చోటు చేసుకోవడంతో గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో ఎంఈఓ శంకర్‌రాథోడ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల పట్ల పాఠశాలల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముందు ముందు ఇలాంటిసంఘటన పునరావృతం అయితే కఠినచర్యలు తీసుకుంటామని పాఠశాలల యాజమాన్యాలను హెచ్చరించారు. అనంతరం విద్యార్థిమృతికి సంతాపంగా రెండునిమిషాల మౌనం పాటించారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, స్వామీరవిప్రకాష్, థామస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఫీయసుల్తానా పాల్గొన్నారు.

## వరుస ఘటనలు దిగ్భ్రాంతికి గురిచేశాయి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెబాబయ్య**

**షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త):** ఒక ఘటన మరువక ముందే మరో ఘటన జరగడం, ఒకేరోజు వ్యవధిలో ఇద్దరువిద్యార్థులు మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అందె బాబయ్య అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గురుకులపాఠశాల హాస్టల్‌లో విద్యార్థిని ఆరాధ్య మృతి చెందడంతో ఆమెమృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అందెబాబయ్య స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆరాధ్య కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా ఆయన స్థానికమీడియాతో ప్రభుత్వ గురుకుల హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని ఆరాధ్య ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటంవంటి సంఘటనలు జరగడం చాలాబాధకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆరాధ్య కుటుంబాన్ని స్థానిక బిజెపి నాయకులు వెంకటేశ్వర్‌గుప్త, యువసత్తా లక్ష్మణ్‌లు పరామర్శించారు.



ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆరాధ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న అందెబాబయ్య

## మా తండాల్లో మా రాజ్యమే వచ్చింది

**-గిరిజన ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శ్రీనునాయక్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** గతప్రభుత్వం లంబాడీల సుదీర్ఘ పోరాటాలకు "మా తండాలో మా రాజ్యం" నినాదానికి తలవంచి తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి చివరకు చిప్ప చేతికి ఇచ్చిందని, ఇప్పుడు మా తండాలో మా "కాంగ్రెస్ రాజ్యం" వచ్చిందని, తప్పకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని గిరిజన ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీనునాయక్ ప్రకటించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా చైర్మన్ శ్రీనునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెహ్రూనాయక్, రూప్లానాయక్, శ్రీనివాస్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర రవినాయక్, భానునాయక్, రమేష్‌నాయక్, మేఘ్యనాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియా సమావేశాన్ని ఉద్దేశించి శ్రీనునాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఆయా తండాల రోడ్ల అభివృద్ధి కోసం మంజూరయ్యాయని, మా తండాలో మారాజ్యం నిజంగా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వల్ల వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో మా తండాలో మా రాజ్యం ఉద్యమ నినాదానికి తలవంచి తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన కెసిఆర్ ప్రభుత్వం అప్పటి స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తండాలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. తండాలను గ్రామ పంచాయతీలు చేసి ఉండడానికి భవనాలు లేక, గిరిజన సర్పంచులు కూర్చోవడానికి కుర్చీలుకూడా లేని దౌర్భాగ్య పరిస్థితులు అనుభవించారని అన్నారు. మా తండాలో మా రాజ్యం అంటే గత ప్రభుత్వం చేసిన అవమానాలేనా అని ప్రశ్నించారు.తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గిరిజనతండాల మౌలిక సదుపాయాల రూపకల్పనకు తనవంతు సహకారం అందిస్తున్నారని, నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దాదాపు రూ.30 కోట్లు వచ్చాయని వీటిని తగిన విధంగా ఖర్చు చేసి తండాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## ఇవిగో ఆధారాలు..ముక్కు నేలకు రాయి

**-బిఆర్ఎస్ నాయకుడు రాజా వరప్రసాద్‌కు కాంగ్రెస్ కౌంటర్**



మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:** షాద్‌నగరన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బోగస్ ఓట్ల ఏరివేతపై మీడియాసమావేశంలో మాట్లాడితే బిఆర్ఎస్ నాయకుడు రాజావరప్రసాద్ స్పందించడం హాస్యాస్పదంగా ఉందని గిరిజన ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రఘునాయక్, మార్కెట్‌కమిటీవైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం, పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి, ఓబీసీ సెల్ తాలుకా చైర్మన్ చంద్రశేఖర, సేవాదళ్ నాయకుడు గంగమోని సత్తయ్య తదితరులు విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకుడు రాజావరప్రసాద్ చేసిన విమర్శలను వారు తిప్పి కొట్టారు. నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని కొందరు బోగస్ ఓట్లను ఏర్పాటు చేశారని, ఇది నిజమేనని స్పష్టం చేశారు. నందిగామ, ఫరూఖ్‌నగర్ మండలాల్లోని పీర్లగూడ, మొదళ్లగూడ, తీగాపూర్, మసీద్ మామిడిపల్లి తదితర గ్రామాల్లో బోగస్ ఓట్లు జాబితాలో ఉన్నాయని వీటిని ప్రజలు, అధికారులు కూడా గుర్తించినట్లు రఘునాయక్ తెలిపారు. కొందరుమైనర్లకు కూడా ఓటుహక్కు కల్పించారని, ఈజాబితాను గుర్తించి దాదాపు 150మందికి పైగా పేర్లనుగుర్తించి వాటిని ఆర్డీవో, అదేవిధంగా తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఓ ప్రజాప్రతినిధి వీటి వెనక తతంగం నడిపినట్లు రఘునాయక్ తెలిపారు. త్వరలోనే అతనిపేరు కూడా మీడియాపరంగా ప్రకటిస్తామని అన్నారు. వాస్తవాలు ఈవిధంగా ఉంటే రాజావరప్రసాద్ దీనిని వక్రీకరిస్తూ విమర్శలు చేయడం తగదని అన్నారు. గతంలో కూడా డబెల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో కార్యాలయం ముందు ఆందోళన చేస్తానని మాట తప్పాడని, అతను ఎందుకు ఆందోళన చేయలేదో చెప్పాలని, అసలు మాటమీద నిలబడే అవకాశం రాజావరప్రసాద్‌కు లేదని విమర్శించారు. తమవద్ద బోగస్ ఓట్లకు సంబంధించిన జాబితా ఉందని, రాజా వరప్రసాద్ వచ్చి దీన్ని చూడాలని కార్యాలయానికి ఎప్పుడు వచ్చి ముక్కు నేలకు రాస్తారని ప్రతిసవాల్ విసిరారు.

## ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలి

**-మేనేజర్ నిర్మల**




పోచారం మున్సిపల్ భవన సముదాయ దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఇంటి యాజమానులు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పోచారం మున్సిపల్ అభివృద్ధికి సహకారం అందించాలని మేనేజర్ కె.నిర్మల గురువారం ఒప్రకటనలో కోరారు. పోచారం మున్సిపల్‌లో ఇంటిపన్ను డిమాండ్ పదికోట్ల 34లక్షల 67వేల 416 రూపాయలుండగా ఇప్పటివరకు నాలుగుకోట్ల 26లక్షల 87వేల 63రూపాయలు వసూలు (42శాతం) అయ్యినట్లు తెలిపారు. మున్సిపల్ ఇటీవల విలీనమైన గ్రామాల్లో ఇంటిపన్ను డిమాండ్ ఆరుకోట్ల 13లక్షల 66వేల 992రూపాయలుండగా బుధవారం వరకు రెండుకోట్ల 38లక్షల 20వేల 240రూపాయలు (39శాతం) వసూలు అయ్యినట్లు తెలిపారు. ఆస్తిపన్ను వసూళ్లకు మున్సిపల్‌లోని 18 వార్డులకుగాను 18మంది బిల్ కలెక్టర్లను నియమించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల కొత్తగా విలీనమైన గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇంటిపన్ను వసూలు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని తెలిపారు. ఇంటిపన్ను ఈమార్చి నెలాఖరులోగా చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పటునందించాలని కోరారు.

## అక్రమ కట్టడం కాదు.. చర్చినిర్మాణానికి కేటాయించిన స్థలం

**శంషాబాద్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

శంషాబాద్‌మండలం కాచారం గ్రామపంచాయతీ పరిధిలోని రాయన్నగూడలోని ప్రభుత్వస్థలంలో నిర్మిస్తున్నది అక్రమకట్టడం కాదని చర్చి నిర్మాణానికి గ్రామ పంచాయతీ కేటాయించిన స్థలం అని చర్చి పాస్టర్ పాల్‌రెడ్డి తెలిపారు. 2011 సంవత్సరంలో అప్పటి గ్రామ సర్పంచ్ దర్గా సావిత్రి స్థలాన్ని కేటాయించగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఆయన వివరించారు. కొందరు వ్యక్తులు దురుద్దేశంతో స్థలాన్ని వివాదంలోకి లాగుతున్నందున తాము కోర్టుకు విన్నవించి తగిన ఆర్డర్ పొందినట్లు ఆయన పేర్కొన్నారు.

## హైకోర్టు మెట్లెక్కిన బోగస్ ఓట్ల గందరగోళం

**-కోర్టును ఆశ్రయించిన మొదల్లగూడ వాసులు**



సింబాసిస్ యూనివర్సిటీలో ఓటర్ లిస్టు పరిశీలిస్తున్న అధికారులు

**నందిగామ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** సంచలనాత్మక రాజకీయాలకు పేరెన్నికగన్న మొదల్లగూడలో ఇటీవల వెలుగుచూసిన తప్పులతడక బోగస్ ఓటర్లజాబితా వ్యవహారం చిలికిచిలికి గాలివానలా మారి హైకోర్టు మెట్లెక్కింది. మొదల్లగూడ గ్రామానికిచెందిన యాదగిరిరెడ్డి, ఓటర్‌లిస్టులో గ్రామానికిచెందిన వారు కాకుండా స్థానికేతరులు ఉన్నారని గతంలో జిల్లా ఉన్నతాధికారులకు,ఆర్డీవోకు ఫిర్యాదుచేశారు. ఈనేపథ్యంలో జిల్లారెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు షాద్నగర్ ఆర్డిఓ కార్యాలయ అధికార సిబ్బంది నాలుగుబృందాలుగా ఏర్పడి విచారణచేపట్టారు. విచారణ చేయొద్దని మంచంపాడు గ్రామానికిచెందిన కాట్న రవికుమార్, మొదల్లగూడెంకుచెందిన కేశంపేట శ్రీకాంత్‌గౌడ్‌లు హైకోర్టును ఆశ్రయించి వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. దీంతో బోగస్ ఓటర్ల పరిశీలన అర్థాంతరంగా నిలిచిపోయింది. మొదల్లగూడ గ్రామ పంచాయతీలో చోటుచేసుకున్న ఈబోగస్ ఓట్ల వ్యవహారం ప్రజల్లో చర్చనీయాంశమైంది.

## విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** మహిళలు తన దైనందిన జీవితంలో ఎదురయ్యేసమస్యలపై పోలీస్ అధికారులు అందించే సేవలను వినియోగించుకోవాలని రాచకొండ ఏహెచ్‌టీయూ ఎస్సై వెంకట్‌శ్రీను అన్నారు. రాచకొండ ఎస్‌వోటీ ఇంఛార్జ్ ఆడిషనల్ డీసీపీ ఎల్‌బినగర్ వారి ఆదేశాలమేరకు ఎహెచ్‌టీయూ రాచకొండ పోలీసులు గురువారం పోచారం మున్సిపల్ ప్రతాప సింగారం, నారపల్లిలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చైల్డ్‌లేబర్, బాండెడ్‌లేబర్, బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగికవేధింపులు, బాల్యవివాహాలు, పిల్లలపై లైంగికవేధింపులు, లైంగికదాడులు, బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు విక్రయించడం, యాచక వృత్తిలోకి దింపడం, యాంటీ ర్యాగింగ్, ప్రయాణంలో టీ సేఫ్ అప్లికేషన్, రోడ్డుభద్రత, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ రైడింగ్, హెల్మెట్, మైనర్ బైక్ రైండింగ్, డ్రగ్స్, ఈవ్ టీజింగ్, కొత్త చట్టాలైన బీఎన్ఎస్ఎస్, బీఎన్ఎస్, బీఎస్ఏలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించినప్పుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100ను సంప్రదించాలని తెలిపారు. మహిళలు సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్స్ డయల్ 1930, ఉమెన్ హెల్ప్ లైన్ 1091,181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098,112, డయల్ 100, రోడ్డుభద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాచకొండ ఎహెచ్‌టీయూ ఎస్సైలు వెంకట్ శ్రీను, కె.రాములునాయక్, ఎఎస్సై పి.శ్రీనివాస్‌రావు, మహిళ ఎఎస్సై. అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**-ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్**

**నందిగామ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం బీసీ,ఎస్సీ,ఎస్టీలకు హస్తంపార్టీ టిక్కెట్స్ కేటాయిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వటం శుభసూచకమని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం.శివశంకర్‌గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నందిగామమండలం చేగూరులో ఆయన కాంగ్రెస్‌శ్రేణులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, బుయ్యని వీరేందర్‌గౌడ్, గుండాల వేణుగోపాల్, సాలయ్య, పసుల పాండు, మంకాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## విష్ణువర్ధన్ రెడ్డి నీకు ఇది తగునా..?

**మా ఎమ్మెల్యే శంకర్ ఒక రోల్ మాడల్**
**ఏ ఊరో నువ్వే డిసైడ్ చెయ్ సింగిల్‌గానే వస్తాం**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 06) :** మా ఎమ్మెల్యే శంకర్ రోల్ మోడల్ ఆయనను విమర్శించేంత మొనగాడివి కావు.. సమయం నువ్వు చెప్పినా సరే నేను చెప్పినా సరే ఏ గ్రామమో నువ్వు డిసైడ్ చెయ్.. సింగల్ గానే వస్తాం.. అవసరమైతే ఎమ్మెల్యేను కూడా తీసుకువస్తాం నీరు దమ్ముంటే మమ్మల్ని ఎవరు అడ్డుకుంటారో మేము చూస్తాం.. ముందు పార్టీలో నీ డ్రామా కంపెనీ నడుపుకో అంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్, షాద్‌నగర్ సీనియర్ నాయకుడు పి.రఘు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్లమెంటరీ యువనేత కె. పురుషోత్తం రెడ్డి, ఓబీసీ సెల్ తాలుకా చైర్మన్ చంద్రశేఖర్, మైనార్టీ నేత ఎండి. ఇబ్రహీం, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం, సీనియర్ సేవాదళ్ నాయకుడు గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘు నాయక్ మాట్లాడుతూ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు చూస్తుంటే అసలు బుద్ధి ఉండి మాట్లాడుతున్నాడో లేదో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక వీర్లపల్లి శంకర్ చేస్తున్న అభివృద్ధి పనులు కళ్లు ఉండి కూడా చూడలేని గుడ్డివానిలా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. అహర్నిషలు నియోజకవర్గ సంక్షేమాభివృద్ధి కోసం పని చేస్తుంటే పసలేని విమర్శలు, అర్థం పర్థం లేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు.

## చందా దందాలతో సేవలు చేపట్టలేదు

**భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు కుమ్మరి మహేష్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 06) :** అధికారం ఉంది కదా అని నోటికొచ్చినట్లు మాట్లాడి.. పిల్లికి బిచ్చం పెట్టనోళ్లు కూడా తమ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని, ఖబడ్దార్ అని సంబోధించడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిపోయిందని.. రాజకీయాలు ఉన్నతంగా ఉండాలని.. తమలాంటి యువతకు ఏం సందేశం ఇస్తున్నట్లు.? అంటూ భారతీయ జనతాపార్టీ యువ నాయకులు కుమ్మరి మహేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రాజు నాయక్, కల్వకోలు తిరుపతిలు కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్నారు. గురువారం నిర్వహించిన బీజేపీ సమావేశ ప్రకటనను వారు మీడియాకు విడుదల చేశారు. ఇందులో వారు పేర్కొంటూ.. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లాంటి మంచి వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నాయకులు కొంచెం నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. ఆయన తన సొంత నిధులతో, ఆస్తులు అమ్ముకొని ప్రజా సేవ చేసిన వ్యక్తి తప్ప ఎక్కడ కూడా చందాలు తీసుకొని సేవ చేసినవాడు కాదు గుర్తుపెట్టుకోండి అంటూ ఎద్దేవా చేశారు.

## కుళ్లిపోయిన మృతదేహం లభ్యం

**మేడ్చల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**

కుళ్లిపోయి ఉన్న ఓయువకుడి మృతదేహం లభ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని అత్వెల్లిగ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతనభవనంలో కుళ్లిపోయి ఉన్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి అత్వెల్లిగ్రామానికి చెందిన షేక్ దావత్(22)గా గుర్తించారు. మృతదేహం కుళ్లిపోయి ఉండటంతో గత మూడు, నాలుగురోజుల క్రితం చనిపోయి ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. కాగా ఇదిహత్యా, ఆత్మహత్యనా అనేకోణంలో విచారణ జరుపుతున్నారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఈమేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## షాద్‌నగర్‌లో గంజాయి పట్టివేత

**268 గ్రాములు స్వాధీనం చేసుకున్న పోలీసులు**
**బీహార్ నుండి తెచ్చి షాద్‌నగర్‌లో విక్రయం**
**పోలీసుల అదుపులో నిందితుడు**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**బీహార్ రాష్ట్రం నుండి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ వాటిని పాకెట్లు చేసి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 268 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకున్నట్లు షాద్ నగర్ పట్టణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం పట్టణంలోని హాజీపల్లి రోడ్డులో బీహార్ రాష్ట్రం పహడీపూరు గ్రామానికి చెందిన శిబు ఆలం (23) ఫరూక్ నగర్ మండలం బూర్గుల వద్ద ఓ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బీహార్ ప్రాంతానికి చెందిన కొంతమంది కార్మికులు గంజాయిని సేవిస్తుంటారు. అయితే ఈ గంజాయిని శిబు ఆలం బీహార్ రాష్ట్రం నుండి రైలు ద్వారా ఇక్కడికి తీసుకొస్తుంటాడు. ఆ తర్వాత వీటిని ప్యాకెట్లలో పెట్టి ఇక్కడ వలస కార్మికులకు వాటిని విక్రయిస్తుంటాడని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో శంషాబాద్ ఎస్ఓటి, షాద్ నగర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ ద్వారా ఆలం ను ఈరోజు హాజీపల్లి రోడ్డులో పట్టుకుని అతని వద్ద ఉన్న 20068 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అతని అదుపులోకి తీసుకున్నట్టు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. ఆలం ఎంత కాలం నుండి ఈ గంజాయిని ఇక్కడ సరఫరా చేస్తున్నాడు. ఎవరెవరికి విక్రయిస్తున్నాడు. ఇతనితో ఎవరెవరు టచ్ లో ఉన్నారన్న కోణంలో పోలీసులు లోతైన దర్యాప్తు చేపడుతున్నారు. పోలీసులు ఈ వ్యవహారం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు..

### గురుకుల్ అభివృద్ధికి కొనసాగుతున్న ఉత్తరాల ఉద్యమం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థను అభివృద్ధి చేయాలని కోరుతూ చేపట్టిన ఉత్తరాల ఉద్యమం కొనసాగుతున్నది. ఘట్‌కేసర్ తపాలా కార్యాలయంలో మంగళవారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, పూర్వవిద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు పోస్టు ద్వారా లేఖలు రాసి పంపిస్తున్నారు. కేశవపట్నం అంజనేయులు ఉత్తరాలవు స్పీడ్‌పోస్టు ద్వారా పంపగా మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్, పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్‌కుమార్, శశిధరణ్, సార శ్రీనివాస్‌గౌడ్, గాజుల వీరేందర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వేసవి కార్యాచరణ పనుల కారణంగా శుక్రవారం అరగంట పాటు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శివారెడ్డిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని శివారెడ్డిగూడ, మారుతీనగర్, ఘణాపూర్ కేపీఆర్ఐటీ, బుగ్గానగర్ ప్రాంతాల్లో సాయంత్రం 4:30 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

### వికలాంగులకు ఫించన్ రూ.5 వేలు ఇవ్వాలి




**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.5 వేలకు పెంచాలని, వికలాంగులకు అంత్యోదయ రేషన్‌కార్డులు ఇవ్వాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు కొయ్యడ చంద్రమోహన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 10న తలపెట్టిన ఛలో డిల్లీకి సంబంధించి ఘట్‌కేసర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్‌పిఆర్‌డి కేంద్ర కమిటీ పిలుపుమేరకు వికలాంగులు భారీ ఎత్తున డిల్లీకి తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షురాలు నీరజారెడ్డి, టి.రఘు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ తీర్మాణం, ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై కాంగ్రెస్ హర్షం



ఘట్‌కేసర్‌లో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలకు పాలాభిషేక ం చేస్తున్న ముత్యాలుయాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** అసెంబ్లీలో బీసీ కులగణన తీర్మాణం, ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలుపడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్‌లో గురువారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పాలాభిషేకం చేశారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపడం చారిత్రాత్మకమని ముత్యాలుయాదవ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ కౌన్సిలర్లు కడుపోల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముల్లి జంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబొతు నాగరాజు, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, విబి.వెంకటనారాయణ, నాయకులు ఎంఎ.ఫారూఖ్, కవాడి మాధవరెడ్డి, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, నర్సింగ్‌రావు, బొక్క సత్తిరెడ్డి, సిరాజుద్దిన్, ఎం.శ్రీనివాస్, రఫీయుద్దిన్, నరసింహరాజు, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్య రంగ సమస్యలపై అలుపేరుగని పోరాటం

**పిఆర్ టియుటీఎస్ డైరి, క్యాలెండర్ ఆవిష్కరణలో నేతలు**

**షాబాద్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** విద్య రంగ సమస్యలపై పిఆర్టియు అల్పెరుగని పోరాటం చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు డేవిడ్ రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పిఆర్టియు టీఎస్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణతోపాటు నర్సింలు, మల్లేష్ గౌడ్, సుశీల, సునీత, అంజయ్య, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు దక్కని పంచాయతీ సీటు..

**-సర్పంచ్ పదవి అందని చందమామ..**
**-రిజర్వేషన్ మార్పు కోసం వేయి కళ్ళతో దళితుల ఎదురు చూపులు..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జిల్లా లో ఆ మారుమూల గ్రామంలో సర్పంచ్ పదవి దళితులకు అందని ద్రాక్ష లా మారింది. దశబ్దాలుగా ఓకే సామాజిక వర్గానికే పరిమితం కావడం పట్ల సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండలం మందిపల్ గ్రామ సర్పంచ్ పదవి కోసం దళితులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా..రిజర్వేషన్లు అనుకూలంగా రావడం లేదు. ఉన్నతాధికారులు కూడా దీనిపై పెద్దగా దృష్టి సారించడం లేదు. గత 20 ఏళ్లుగా విద్యావంతులైన యువత రిజర్వేషన్ మార్పు కోసం యత్నించినా ఫలించడం లేదు. ఈసారైనా మార్పునకు శ్రీకారం చుట్టాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ ఏర్పడిన మొదటి సారి ఓసీ సామాజిక వర్గానికి చెందిన జి.నాగలింగం 10 సంవత్సరాల పాటు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తదనంతరం బీసీ సమాజిక వర్గానికి చెందిన మటం వీరేశం, నాగరాజు, పల్లెగడ్డ బుచ్చయ్య, కంటెమొల్ల వెంకటయ్య సర్పంచ్ పదవీ చేపట్టారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ముడావత్ వాలీబాయి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టగా, చివరగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మటం ప్రమీల సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 40 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ రాకపోవడంతో ఇప్పటి వరకు ఎస్సీలు సర్పంచ్ కుర్చీ ఎక్కిన దాఖలాలు ఆ గ్రామ పంచాయితీలో అగుపించలేదు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనైనా ఎస్సీ సామాజిక వర్గానికి సీటు కెటాయిస్తే..సర్పంచ్ కుర్చీపై దళితుడిని చూసే భాగ్యం కలుగుతుందని పలువురు దళితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ముందుగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

**టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్**
**కులగణనను బిఆర్ఎస్, బిజెపిలు తప్పు పట్టటం సరికాదు**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం దేశంలోనే తెలంగాణ ప్రభుత్వమే ముందుగా తొలిసారిగ స్పందించటం, అదే విధంగ కులగణనను చేపట్టటం అటు ఎస్సీలకు, ఇటు బిసిలకు అనుగుణంగ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్లటం చారిత్రాత్మకమని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. 76ఏళ్ల చరిత్రలో ఎస్సీ,బిసిల కోసం కులగణనన సర్వేలు చేపట్టటం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైఎస్.గౌడ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎస్సీ,బిసిల కోసం చేసిన కులగణన పట్ల కాంగ్రెస్ శ్రేణులు స్వీట్స్ పంచుకుని తిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనిలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందుగా ఏఐసిసి కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన కాంగ్రెస్ జోడో యాత్రలో సూచించిన విధంగ ఎస్సీ,బిసిలకు న్యాయం చేయటానికి కులగణన చేపడుతామని చెప్పిన విధంగ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేయటం జరిగిందన్నారు. బిసిల కులగణన రాహుల్‌గాంధీ సూచించిన ప్రకారం సిఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుని సర్వేలు చేయించి ఎస్సీ వర్గీకరణకు, అదే విధంగ బిసిలకు న్యాయం చేయటానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సూచించిన విధంగ తెలంగాణ ప్రభుత్వం పావులు కదుపుతుందని, అదే విధంగ బిసిలకు కూడ న్యాయం చేయటానికి కులగణన సర్వే చేసిందని అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కులగణనను తప్పుపట్టటం సరికాదని ఆయన స్పష్టం చేశారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని వాస్తవాలు ఉంటే చర్చలకు రావాలని ఆయన సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బిసి కులగణనను వ్యతిరేకించటం సరికాదని, పార్టీలో సిఎంతో, పిసిసి అధ్యక్షునితో చర్చించాక మాట్లాడాలని, బిసిలను ప్రజలను రెచ్చగొట్టటం ఏ మాత్రం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నందున పార్టీకి అనుగుణంగ మాట్లాడాలని విమర్శలు మానాలని ప్రజలు గమనిస్తున్నారని తోటకూర వజ్రేశ్‌యాదవ్ సూచించారు. కులగణన ఆధారంగ ఎస్సీ,బిసిలకు, మైనార్టీలకు న్యాయం జరగబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, బి.జైపాల్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచులు బి.కిషోర్‌యాదవ్, డి.వెంకటేశ, మాజీ ఎంపిటిసిలు డి.సాయిబాబు, ఎస్.అశోక్‌రెడ్డి, మండలాల, మున్సిపాల్టీ నాయకులు కె.కృష్ణారెడ్డి, పి.లక్ష్మీనారాయణ, శశిధర్‌రెడ్డి, మేడి మల్లేశ్, బి.జగన్నాథం, వి.నర్సింహ్మారెడ్డి, అంజనేయులు, శ్రీనివాస్‌యాదవ్, రాంమోహన్, ప్రదీప్, హరిగోపాల్,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 10న మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో అప్రెంటీస్ జాబ్‌మేళా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఈ నెల 10వ తేదీన మేడ్చల్‌లోని ప్రభుత్వ ఐటిఐలో అప్రెంటీస్ జాబ్‌మేళా జరుగుతున్నందున వివిధ కంపెనీలు పాల్గొంటున్నందున సుమారు 800వరకు ఖాళీలు ఉన్నందున భర్తీ చేయనున్నందున అప్రెంటీస్ పాల్గొనాలని మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ హనుమ నాయక్ కోరారు. పిఎంఎన్ఎఎం స్కీమ్ ద్వారా అప్రెంటీస్ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతంలోని 30కంపెనీల వారు పాల్గొంటున్నట్లు తెలిపారు. స్నాండర్ ఎలక్ట్రిక్, రాణే ఇంజన్‌వాల్స్, ఫెనెస్టా, మేఘ ఇంజనీరింగ్, మేద ఇంజనీరింగ్ రాక్వెల్, మహీంద్రాలాంటి కంపెనీలో గల అప్రెంటీస్ అన్ని ట్రేడ్లలో దాదాపు 8వందల వరకు ఖాళీలు ఉన్నందున భర్తీ చేయనున్నందున అప్రెంటీస్ పాల్గొనాలని సూచించారు. మేడ్చల్ ఐటిఐ ప్రాంగణంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మేళా జరుగుతుందన్నారు. ఔత్సాహికులు ఎస్ఎస్‌సి మెమో, ఐటిఐ సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డు,పాన్‌కార్డు, సేవింగ్ అకౌంట్ పాసుబుక్, పాస్పోర్ట్ సైజ్ జత పోటోలు, బయోడెటా 2కాపీలుతో హాజరు కావాలని ఆయన సూచించారు.

### 8న శామీర్‌పేటలో, 10న మేడ్చల్‌లో ఆయా ఎంపిడిఓ ఆఫీస్‌ల్లో జాబ్‌మేళాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఈ నెల 8వ తేదీన శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో, 10న మేడ్చల్ జిల్లా ప్రజాపరిషత్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన నిరుద్యోగులు 18నుంచి 30సంవత్సరాల లోపు ఉన్న వారు ఈ జాబ్ మేళాల్లో పాల్గొనాలని వారు సూచించారు. వివిధ ఫార్మా, ఇతర కంపెనీల వారు జాబ్‌మేళాలో పాల్గొంటున్నట్లు ఆసక్తి ఉన్న వారు సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని వారు ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల యువతీ,యువకులకు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించటానికి జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు, శామీర్పేట, మేడ్చల్ మండలాల్లో ఆయా తేదీల్లో జరిగే జాబ్‌మేళ్లాల్లో పాల్గొలని జిల్లా సంబంధిత అధికారి కోరారు. శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో 8న ఉదయం 10.30గంటలకు, 10న మేడ్చల్ ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10.30గంటలకు జాబ్‌మేళాలు నిర్వహించటం జరుగుతుందని నిరుద్యోగ యువతీ,యువకులు పాల్గొనాలని కోరారు.

### ఇక్రిసాట్-లారస్ ల్యాబ్స్‌ప్రాజెక్టు కింద జరిగిన రైతులకు సాయిల్డ్ హెల్త్‌కార్డుల పంపిణీ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఇక్రిసాట్-లారస్ ల్యాబ్స్ ప్రాజెక్టు కింద సాయిల్డ్ హెల్త్ కార్డులను రైతులకు అలియాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పంపిణీ చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు సాయిల్డ్ హెల్త్‌కార్డులను ఆయనతో పాటు ప్రతినిధులు వారు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సమావేశంకు సాయిల్డ్ సైంటిస్ట్ డాక్టర్ పుష్పజీత్ ఆధ్వర్యంలో సాయిల్డ్ హెల్త్‌కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రైతులకు నేల ఆరోగ్య నివేధికలు సాయిల్డ్ హెల్త్‌కార్డుల రూపంలో అందించారు. నేల సమతుల్యత, పోషక స్థితి, సేంద్రీయ కర్బన పదార్థం నిల్వలను పెంపొందించటం వాటిని సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఇక్రిసాట్-లారస్ ల్యాబ్స్ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసంఘం అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-తహసీల్దార్ సాజిదబేగం**

**ధారూరు,ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సాజిదా బేగం చెప్పారు. గురువారం తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఆధార్ కేంద్రాన్ని సందర్శించారు. గత మూడు నాలుగు నెలలుగా మూతపడ్డ ఆధార్ కేంద్రంలో గల సాంకేతిక సమస్యలను ఏడీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నూతన ఆధార్ కార్డుకు ఎలాంటి రుసుమ చెల్లించరాదని, ఆధార్ కార్డులో ఏమైనా సవరణ ఉంటే 100 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఆధార్ కేంద్రం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఆధార్ సేవలో ఏమైనా నిర్లక్ష్యం చేస్తే ఆధార్ కేంద్రాన్ని సీజ్ చేయబడుతుందని ఆధార్ కేంద్ర నిర్వాహకుల ు హెచ్చరించారు. తహసీల్దార్ వెంట, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్ ఉన్నారు.

### నేటినుండి సుభానిదర్గ ఉర్సు ఉత్సవాలు

**పూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో ఈ నెల 7వతేదీనుండి 9వతేదీవరకు మహబూబ్ సుభాని ఖాజాబం దనావాజ్ దర్గ ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కృషిరత్న అవార్డు గ్రహిత సిహెచ్ నర్సింహ్మా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 7వతేది శుక్రవారం రోజున గంధం ఎక్కించుట,8వతేది శనివారంరోజుదీపం వెలిగించుట,9వతేది ఆదివారం రోజు ఖవ్వాలి,కందుర్గు అన్నదానం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

### మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను సన్మాణించిన మండల నాయకులు

**మొయినాబాద్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండల మున్సిపాలిటి కమిషనర్ మహమ్మద్ ఖాజా మొయినోద్దిన్‌ను మర్యాదపూర్వకంగా మండలంలోని అజీజ్‌నగర్ గ్రామ యువనాయకులు శ్రీధర్ మరియు వారి బృందం ప్రత్యేంగా ఆయనను కలిసి వారికి శాలువాతో సన్మాణించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటయిన మొయినాబాద్ మున్సిపాలిటికి నూతనంగా వచ్చిన కమిషనర్‌కు స్వాగతం తెలుపుతు సన్మాణించామని, మున్సిపాలిటిలో సమస్యలను అజీజ్‌నగర్ గ్రామంలో ఉన్న సమస్యల పై దృష్టి పెట్టాలని కొరండ జరిగింది, ఈ సందర్భంగా మొయినాబాద్ మండల మున్సిపాలిటి కమిషనర్ మహమ్మద్ ఖాజా మొయినోద్దిన్‌ను మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటయిన మున్సిపాలిటి అభివృద్ధి కోసం అందరు సహకరించాలని, యువనాయకులు ముందు వరుసలో ఉండాలని తెలిపారు, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వెంటవెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యాక్రమంలో బండ్లగూడెం శ్రీధర్, హరిబాబు, చిరంజీవి, సుధీర్, ప్రవీన్, బిట్టు తధితరులు పాల్గొన్నారు,

### జిల్లా మహాసభలను విజయవంత చేయాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్**

**మొయినాబాద్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త :** భవననిర్మాణ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి ఈ నెల 16వ తేదిన జరిగే భవన నిర్మాణ రంగం జిల్లా మహాసభల విజయవంత చేయాలని ఎఐటీయూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే. రామస్వామి పిలుపునిచ్చారు, మొయినాబాద్ మండలంలోని అజీత్‌నగర్ లేబర్ అడ్డా వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యాదర్శి మండల వద్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా మహసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి హజరై కార్మికులతో కలిసి కరపత్రాన్ని విడుదల శేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం అడ్డాల దగ్గర కార్మికులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని మొబైల్ టాయిలెట్స్ మంచినీటి వసతి ఐదు రూపాయలకే భోజనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ నెల 16న జరిగే భవన నిర్మాణ రంగం జిల్లా మహాసభ ఉంటుందని ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు, ఈ కార్యాక్రమంలో సిపిఐ మండల కార్యాదర్శి కె. శ్రీనివాస్, జిల్లా బివోసి నాయకుడు రాజు తధితరులు పాల్గోన్నారు,

### రైతులకు సాగు పద్ధతులపై అవగాహన

**ధారూరు,ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించిన సాగు విధానాలను పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చు అని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలు వ్యవసాయ కళాశాల విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని దోర్నాల, నాగారం గ్రామాలలో రైతుల పొలాలను సందర్శించి పంట సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరి పంటలో ముగ్గ పురుగు మొక్కజొన్నలు కత్తెర పురుగుల నివారణ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతులు తదితరులు ఉన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్-బీబీనగర్ రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి శవం రైలు పట్టాలపై ఉందని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు చేరుకొని పరిశీలించారు. సికింద్రాబాద్ వైపుకు బీదర్ ఎక్స్‌ప్రెస్ (రైలు నెం: 17012) వస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పట్టాలపై తలపై పెట్టగా రైలు ఢీకొని తల ఛిద్రమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, మృతదేహం వద్ద ఏలాంటి ఆధారాలు లభించలేదని, మృతుని కుడిచేతిపై రేజు అని పచ్చబొట్టు ఉందని పోలీసులు తెలిపారు. కుడి చేతికి ఎర్రని దారం ఉందని లైట్ కలర్ గ్రీన్ షర్ట్, లైట్‌బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

### రేపటి నుంచి విశ్వేశ్వరగిరి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీవిశ్వేశ్వరగిరి క్షేత్రంలో ఈనెల 8 నుంచి 12 వరకు 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు పీఠాధిపతి శ్రీఆత్మానంద భారతీస్వామి తెలిపారు. ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 12న మాఘ పౌర్ణమి సందర్భంగా ప్రతిష్టాపనాచార్యులు-చండిఉపాసకులు బ్రహ్మశ్రీ రాజోలు భానురవికిరణశర్మ కరకమలములచే శ్రీమహాలక్ష్మి, మహాసరస్వతీ, ద్వార పాలకులు (నంది, మహాకాళ, కాళి, కుండలిని) విగ్రహాల ప్రతిష్టామహోత్సవం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

### తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం ఫిర్యాదు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసి, అసభ్యకరమైన పదజాలంతో దూషించి తప్పుడు ఆరోపణలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై గురువారం రెడ్డి సంఘం నాయకులు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఘట్‌కేసర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కట్టా జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నాయకులు ఇన్స్పెక్టర్ పందిరి పరశురాంకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీసీ బహిరంగసభలో తీన్మాన్ మల్లన్న మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గాన్ని అవమానించేలా, దుర్భాషలాడుతూ దూషించారని తెలిపారు. రెడ్డిల మనోభావాలను దెబ్బతీసేలా కులాల మధ్య చిచ్చుపెడుతూ శాంతి, భద్రతలకు విఘాతం కల్గించే విధంగా వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్‌పై చట్టపరమైన తీసుకోవాలని వారు సీఐని కోరారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కట్టా జనార్దన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి రాంరెడ్డి, కొంతం రాంరెడ్డి, ఉపాధ్యక్షులు గడీల సంజీవరెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కోశాధికారి ఆల్వా జైపాల్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కార్యవర్గసభ్యులు గడీల రామచంద్రారెడ్డి, దొంతూరు పురుషోత్తం రెడ్డి, బొక్క స ంజీవరెడ్డి, కొమ్మిడి రాజేశ్వర్‌రెడ్డి, కందకట్ల మాధవరెడ్డి, బొక్క సత్తిరెడ్డి, బొక్క మధుసూధన్‌రెడ్డి, బొక్క సుదర్శన్‌రెడ్డి, కొమ్మిడి రాంరెడ్డి, చందుపట్ల నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివాలయ అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర్ రాజు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ పదవి నుండి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర్ రాజు స్వామిని నియమిస్తూ గురువారం ఆలయ గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చైర్మన్ దయాకర్ రాజు మాట్లాడుతూ పూర్వము ఉన్నటువంటి పురాతన ఆలయం ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు 14 సంవత్సరాలుగా ఆలయ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ గా విధులు నిర్వహించానని తెలిపారు. నేను ఆలయానికి చేసిన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ చైర్మన్ గా నియమించారని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా, విదేశాలలో కూడా మహిమగల ఆలయ విశేష చరిత్రను ప్రతి ఒక్కరికి వివరిస్తానని తెలియజేశారు. ఇప్పటికే ఆలయానికి వేలల్లో భక్తులు వస్తున్నారని చెప్పారు. రానున్న రోజులలో శివాలయానికి లక్షల్లో భక్తులు వస్తారని దయాకర్ రాజు ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చైర్మన్ గా నియమించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు దయాకర్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 4 చెట్లకే అనుమతులు

**-పదుల సంఖ్యలో చెట్ల నరికివేత**
**-కూతవేటు దూరంలో అటవీ శాఖ కార్యాలయం**
**-పట్టించుకోని అటవీశాఖ అధికారులు**



అనుమతులు లేని చెట్లను సైతం నరికివేసిన కలప వ్యాపారి

**ధారూరు,ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** పర్యావరణాన్ని కాపాడడంతో పాటు వృక్ష సంపదను కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఓవైపు హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. మరోవైపు అక్రమార్కులు ఏపుగా పెరిగిన చెట్లను నరికేసి సొమ్ము చేసుకుంటున్నారు. చెట్లను నరకాలంటే అటవీశాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కొంతమంది కలప వ్యాపారులు కొన్ని చెట్లకు అనుమతులు తీసుకొని పదుల సంఖ్యలో చెట్లను నరుకుతున్నారు. ఈ తంతు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న కేజీబీవీ హాస్టల్ ఎదురుగా దర్శనమిస్తుంది. ఓ కట్టెల వ్యాపారి నాలుగు చెట్లకు అనుమతులు తీసుకొని పదుల సంఖ్యలో చెట్లను నరికి వేస్తున్నాడు. ఇన్ని చెట్లు నరికిన అటవీ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. చెట్ల ు రక్షించే వాళ్లే చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**-పరిశీలించి చర్యలు తీసుకుంటాం: ఎఫ్ఆర్ఓ రాజేందర్**

పరిశీలించి చర్యలు తీసుకుంటామని, అనుమతులు ఎన్ని ఉంటే అన్ని చెట్లు మాత్రమే నరకాలి. లేదంటే జరిమానా విధిస్తాం. నా దృష్టికి కూడా వచ్చిందని, అటవీశాఖ బీట్ అధికారిని పంపించామని, ఎన్ని చెట్లు అదనంగా నరికారో చూసి జరిమానా విధిస్తామని ఎఫ్ఆర్ఓ రాజేందర్ వివరణ ఇచ్చారు.

### మహనీయుల విగ్రహావిష్కరణకు హాజరుకండి

**షాద్‌నగర్ తాలుకా ముదిరాజ్ సంఘం కమిటీ పిలుపు**



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 06) :** ఈనెల 9న జరిగే పండగ సాయన్న, జ్యోతిరావు పూలే మహనీయుల విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేస్తున్న మహల్ ఎలికట్ట గ్రామ ముదిరాజ్ కమిటీ మరియు వారికి సహకరిస్తున్న షాద్‌నగర్ తాలుకా ముదిరాజ్ సంఘం కమిటీ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహనీయులని ఆదర్శంగా తీసుకోవాలని గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నుంచి ముఖ్య నాయకులు విచ్చేస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు తెలిస్తే కాదు పిలిస్తే రావాలి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈనెల 9న మహల్ ఎలికట్టలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు.

### షోలసేట్‌ను విడుదల చేసిన ఎంఎక్స్ ప్లేయర్

అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ మొదటి ఎడిషన్ స్ట్రీంనెక్స్ట్ ఈవెంట్‌లో సర్ మార్టిన్ సోరెల్ బెనెడిక్ట్ ఇవాన్స్ వంటి విశ్వవ్యాప్త నాయకులు ప్రముఖ వినోద పరిశ్రమ ప్రముఖులు ఉన్నారు. ప్రముఖ వ్యక్తులు హాజరైన ఈ ఈవెంట్ భారతదేశంలో ఆవిర్భ విస్తున్న కంటెంట్ వినియోగం పరిస్థితిని శక్తివంతమైన చిర స్మరణీయమైన బ్రాండ్ నిర్మించుటకు ప్రకటనదారులకు అమె జాన్ ఎంఎక్స్ ప్లేయర్ ఒక పరివర్త నాత్మక భాగస్వామి ఎలా అయిందనేది ప్రదర్శించింది.

## రబీ ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** 2024-25 రబీ ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. గురువారం రబీ 2024-25 ధాన్యం సేకరణ కార్యచరణ ప్రణాళిక, 2023-24 సిఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, మిల్లర్ల అసోసియేషన్ల బ్యాంకు గ్యారంటీ పత్రాల సమర్పణ తదితర అంశాలపై పౌరసరఫరాల ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ ఉన్నత అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు, జిల్లా మేనేజర్లు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, 2024-25 రబీ సీజన్ లో 2,25,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వుందని, లక్ష ట న్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. 2023-24 ఖరీఫ్ సీఎంఆర్ వంద శాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు గోదాములలో ధాన్యం నిలువలను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. రైస్ మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం దుర్వినియోగం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ ఎండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.